


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 1 సంచిక : 119 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం బుధవారం 11 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 119 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM WED 11 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## ‘ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్’గా ఏపీ

- ఏపీ టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్ ఏర్పాటుకు సన్నాహాలు
- రాబోయే పదేళ్లలో రూ.50 వేల కోట్ల పెట్టుబడులు, 40 వేల ఉద్యోగాలే టార్గెట్
- శ్రీకాకుళం, అనకాపల్లి, మచిలీపట్నంలో 3 ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటుకు ప్రతిపాదన
- రాష్ట్రంలో లభించే బీచ్ సాండ్ మినరల్స్‌పై ప్రత్యేక దృష్టి



**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్‌ను ‘ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్’గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా నిర్దేశించారు. ఇందుకు రాష్ట్ర తీరప్రాంతంలో లభించే విలువైన బీచ్ సాండ్ వంటి ఖనిజ సంపదను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. తద్వారా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి కొత్త ఊపునివ్వాలని సూచించారు. మంగళవారం సచివాలయంలో గనుల శాఖపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ‘ఆంధ్రప్రదేశ్ టైటానియం, స్ట్రాటజిక్ మెటీరియల్స్ మిషన్ (ఆప్టా-యూవీవీ)’ ఏర్పాటు, పెట్టుబడుల ఆకర్షణ వంటి కీలక అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ మిషన్ ద్వారా రాబోయే పదేళ్లలో రూ. 50,000 కోట్ల పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు, 40,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం కావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కేవలం వనరులను వెలికితీయడమే కాకుండా, వాటికి విలువ జోడించడం (వాల్యూ ఎడిషన్)పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రేర్ మినరల్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలోని వనరులపై పూర్తి అవగాహన పెంచుకోవడంతో పాటు, భవిష్యత్ డిమాండ్‌కు అనుగుణంగా స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా, రాష్ట్రంలోని తీరప్రాంతంలో లభించే బీచ్ సాండ్ మినరల్స్ దేశంలోనే అత్యంత విలువైనవని అధికారులు సీఎంకు వివరించారు. వీటిలో ప్రధానంగా ఇల్మెనైట్, రుటైల్, జిర్కాన్, మోనాజైట్, గార్నెట్, సిల్లిమనైట్ వంటి వ్యూహాత్మక ప్రాధాన్యమున్న ఖనిజాలు ఉన్నట్లు తెలిపారు. ఈ బీచ్ సాండ్ మినరల్స్ నుంచి వచ్చే ఉత్పత్తులు పెయింట్స్, కాస్మెటిక్స్, ఫార్మా రంగాలతో పాటు ఏరోస్పేస్, రక్షణ, శస్త్రచికిత్స పరికరాలు, సెరామిక్స్, ఎలక్ట్రానిక్స్, అణు ఇంధనం, అణు రియాక్టర్ల విడిభాగాల తయారీ వంటి అత్యంత కీలకమైన పరిశ్రమలకు అవసరమని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ఖనిజ సంపదను సమర్థంగా వినియోగించుకునేందుకు రాష్ట్రంలో మూడు ముఖ్యమైన ప్రాసెసింగ్ పార్కులను ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించారు. శ్రీకాకుళంలో టైటానియం

మిగతా 2లో



## అది ఫేక్ ప్రచారం... వాటిని నమ్మొద్దు

- దేవాలయాల విధ్వంసంపై వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోందన్న మంత్రి లోకేశ్
- కసాపురం ఆలయ పునర్నిర్మాణ వీడియోలతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్
- ఆగమ సలహాదారుల ప్రకారమే పాత ఆలయాన్ని తొలగించామని వెల్లడి
- వైసీపీ పేటియం బ్యాచ్ మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ నాయకత్వంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమె త్తారు. ఆలయాలపై దాడులు అంటూ

మిగతా 2లో



## ఇండిగో వరుస వైఫల్యాలు.. కంపెనీ సీఈవో రాజీనామా

**పెన్ పవర్ డెస్క్:** వరుస వైఫల్యాలతో విమానయాన రంగాన్ని ఓ కుదుపు కుదుపేసిన ఇండిగో సంస్థలో కీలక పరిణామం జరిగింది. తమ కంపెనీ సీఈవో పీటర్ ఎల్బర్స్ రాజీనామా చేసినట్లు యాజమాన్యం ప్రకటించింది. ఆయన రాజీనామా మంగళవారం (మార్చి 10) నుంచి అమలులోకి వస్తుందని వెల్లడించింది. సంస్థ నుంచి ఎల్బర్స్ తప్పుకోవడంతో.. ఆయన స్థానంలో రాహుల్ భాటియా బాధ్యతలు తీసుకోనున్నారు. మధ్యంతర సీఈవోగా భాటియాకు బాధ్యతలు అప్పగించినట్లు మేనేజ్మెంట్ ప్రకటించింది. తదుపరి ఏర్పాట్లు పూర్తయ్యేలోపు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ గా కొనసాగుతారని యాజమాన్యం తెలిపింది.

**ఏంటి ఇండిగో సంక్షోభం:**

నవంబర్ 1, 2025 నుంచి పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిన ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నిబంధనల రెండో దశ ఈ సంక్షోభానికి ప్రధాన మూలకారణం.

మిగతా 2లో

## జంట హత్యల కేసులో పిన్నెల్లి వెంకట్రామిరెడ్డికి చుక్కెదురు



- గుండ్లపాడు జంట హత్యల కేసు
- బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన గురజాల కోర్టు
- కేసు తీవ్రత దృష్ట్యా బెయిల్ ఇవ్వలేమని స్పష్టం చేసిన న్యాయస్థానం
- గతేడాది జరిగిన ఈ హత్యల కేసులో ఏ-7 నిందితుడిగా ఉన్న వెంకట్రామిరెడ్డి
- కోర్టు తీర్పుతో జైలులోనే కొనసాగనున్న వైసీపీ నేత


మిగతా 2లో

## బీసీసీఐ, ఐసీసీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన సీఎం చంద్రబాబు

- తెలుగు వైభవాన్ని ప్రపంచానికి చాటేలా అమరావతిని అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశం
- సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులతో పాటు క్రీడలు, పర్యాటక రంగాలపై ప్రత్యేక దృష్టి
- పెట్టుబడుల కోసం వచ్చే సంస్థలతో నిరంతరం సంప్రదింపులు జరపాలని సూచన
- నీరుకొండలో భారీ టూరిజం ప్రాజెక్టుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్దేశం
- సచివాలయం, పలు సంస్థలకు భూ కేటాయింపులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదం

**పెన్ పవర్ డెస్క్:** తెలుగు జాతి వైభవాన్ని ప్రపంచానికి చాటుతూ, భావితరాలకు ఒక గొప్ప వారసత్వ సంపదగా నిలిచేలా రాజధాని అమరావతిని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణంలో ఆదాయాన్ని సృష్టించే సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన 59వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ భేటీలో రాజధాని అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలపై చర్చించి, ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాజధాని పరిధిలోని నీరుకొండ వద్ద చేపట్టే టూరిజం ప్రాజెక్టును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని సూచించారు. మొత్తం 167 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టే ఈ ప్రాజెక్టులో వాటర్ ఫ్రంట్, కల్చరల్ సెంటర్, హోటళ్లు, అమ్యూజ్‌మెంట్ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. పర్యాటకులను విశేషంగా ఆకర్షించేలా, తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా దీనిని అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని

మిగతా 2లో



## వంటగ్యాస్ ఆందోళన... ప్రధాని మోదీ కీలక సమీక్ష

- 10 శాతం మేర ఉత్పత్తి పెంచాలని ఇంధన ఉత్పత్తి కంపెనీలకు ఆదేశాలు
- భారత రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయన్న కేంద్రం
- దేశానికి 70 శాతం ఉత్పత్తులు ఇతర మార్గాల్లో వస్తున్నాయన్న కేంద్రం

**పెన్ పవర్ డెస్క్:** వంటగ్యాస్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వంటగ్యాస్‌ను బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో 10 శాతం మేర ఉత్పత్తిని పెంచాలని ఇంధన

మిగతా 2లో

## ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాస...

### చొక్కాలు పట్టుకున్న కౌన్సిలర్లు

- కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం, బాహాబాహీ
- నీటి సమస్యపై చర్చించాలని బీజేపీ డిమాండ్
- కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల మధ్య తోపులాట
- ఛైర్‌పర్సన్ కార్యాలయం ఎదుట బైఠాయించిన బీజేపీ

మిగతా 2లో

## ఆర్థిక సంక్షోభంలో పాకిస్థాన్

### మంత్రులకు కూడా జీతాలు కట్.. ప్రధాని షరీఫ్ సంచలన నిర్ణయాలు



- పశ్చిమాసియా యుద్ధంతో పాక్ అతలాకుతలం
- అత్యంత కఠినమైన పొదుపు చర్యలను ప్రకటించిన షెహబాజ్ షరీఫ్
- వారానికి నాలుగు రోజులే పని చేయనున్న ప్రభుత్వ కార్యాలయాలు

**పెన్ పవర్ డెస్క్:** పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు, అంతర్జాతీయ మార్కె ట్‌లో ఆయిల్ ధరల పెరుగుదల పాకిస్థాన్‌ను

మిగతా 2లో



## భారతి సిమెంట్‌కు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా జగన్ పాలన సాగించాడు

- సిమెంట్ ధర పెంచి ప్రజలపై రూ.165 కోట్ల భారం మోపారని విమర్శ
- జగన్ చేసిన అప్పులకు ఏటా రూ.71,800 కోట్లు చెల్లించాల్సి వస్తోందని వెల్లడి
- వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసిన ఆర్థిక విధ్వంసానికి కాగ్ నివేదికే నిదర్శనమని వ్యాఖ్య
- కూటమి ప్రభుత్వంపై జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని ధ్వజం

**పెన్ పవర్ డెస్క్:** గత ఐదేళ్ల జగన్ పాలనంతా సొంత కంపెనీలకు లబ్ధి చేకూర్చడం కోసమే సాగిందని, ముఖ్యంగా భారతి సిమెం ట్ వ్యాపారాన్ని విస్తరించడమే లక్ష్యంగా పనిచేశారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ

మిగతా 2లో

## ప్రభుత్వానికి తలవంచని ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ

### లోక్‌సభలో ప్రియాంక గాంధీ

- లోక్‌సభలో సోదరుడిని గట్టిగా సమర్థించిన ప్రియాంక గాంధీ
- నెహ్రూను విమర్శించే బీజేపీ నేతలే ఇప్పుడు ఆయన్ను ఉటంకిస్తున్నారని చురక
- స్పీకర్ ఓం బిర్లా తొలగింపు తీర్మానంపై చర్చ సందర్భంగా ఈ వ్యాఖ్యలు



**పెన్ పవర్ డెస్క్:** లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా తన సోదరుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని గట్టిగా సమర్థించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి తలవంచకుండా నిలబడిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ అని ఆమె కొనియాడారు. మంగళవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను తొలగించాలంటూ ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన చర్చలో ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. సభకు అధ్యక్షత వహిస్తున్న ప్యానెల్ స్పీకర్ కృష్ణ ప్రసాద్ తెన్నేటి అనుమతితో ప్రియాంక మాట్లాడారు. ఈ సందర్భంగా అధికార పక్షంపై ఆమె చురకలు అంటించారు. “ప్రతిరోజూ నెహ్రూజీని విమర్శించే వారే, ఈ రోజు ఆయనను ఉటంకించడం చూసి నాకు నవ్వొచ్చింది. ఒక్కసారిగా వారికి నెహ్రూజీపై గౌరవం పుట్టుకొచ్చింది. ప్రజాస్వామ్యాన్ని అత్యంత

మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# పొగతో మసకబారుతున్న బతుకులు

అత్యధిక మరణాలకు కారణంగా నిలుస్తున్న పొగ తాగడమనే దులవాటు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ప్రతి ఏట మార్చి మాసం 2వ బుధవారం, అనగా 11 మార్చిన "నేషనల్ నో స్మోకింగ్ డే" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. ఊపిరితిత్తులకు సంబంధించిన ప్రాణాంతక వ్యాధులు, శరీరంలో ప్రాణ వాయువు మోతాదులు తగ్గడం, బిపీ/స్ట్రోక్ లాంటి హృద్రోగాలకు దారి తీస్తున్న పొగ తాగడమనే దురలవాటు బారిన పడిన మిలియన్ల ప్రజలు మరణం అంచున తమ జీవితాలను బుగ్గిపాలు చేసుకోవడం, కుటుంబాలు ఆర్థిక సమస్యలను ఎదుర్కోవడం, కుటుంబ సభ్యులు అనాథలుగా మారడం లాంటి ప్రతికూలతలు పొగరాయుళ్లను వెంటాడుతున్నాయి. పొగ తాగడాన్ని క్రమంగా తగ్గించడంతో ఫలితంగా సత్వరమే బిపీ, ఊపిరితిత్తులు, గుండె స్పందనలు మెరుగవుతాయి. పొగ మానేస్తే శరీరంలో ప్రమాదకర కార్బన్ మోనాక్సైడ్ పరిమాణం తగ్గుతూ ఆరోగ్య పునరుద్ధరణకు బాటలు పడతాయి. పొగ తాగడమనే దురలవాటు తీవ్ర ప్రభావాలను దృష్టిలో పెట్టుకొన్న ప్రపంచ పౌర సమాజం 1984 నుంచి ప్రతి ఏట 2వ బుధవారం రోజున విశ్వవ్యాప్తంగా "నేషనల్ నో స్మోకింగ్ డే" పాటించడం కొనసాగుతున్నది. పొగను వదిలితే ఆరోగ్యం మెరుగవుతుందనే నినాదాన్ని క్రిందటి స్థాయి వరకు ప్రచారం చేయడం నేటి అవసరంగా భావించాలి. ప్రత్యక్షంగా పొగ తాగడంతో పాటు పొగరాయుళ్లతో పాటు వారు వదిలే పొగను పీల్చే సెకండ్ హాండ్ స్మోకర్స్ కూడా పొగ తాగినట్లుగా, అనారోగ్యం పాలు అవుతారని భావించాలి. పొగ తాగడం ప్రాణాంతకం కావడంతో బహిరంగ ప్రదేశాల్లో స్మోకింగ్ నిషేధం విధించబడడం సముచిత నిర్ణయంగా కొనియాడాలి. పొగ తాగడంవల్ల ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్ సంభావ్యత పెరుగుతుందని పొగరాయుళ్లు గమనించాలి. పొగ తాగడం వల్ల జీర్ణనాళం, మూత్రపిండాలు, కాలేయం, యూరినరీ బ్లాడర్ లాంటి ప్రధాన అవయవాలు కూడా దెబ్బతినడం ఖాయమని తేలింది. 2026 నేషనల్ నో స్మోకింగ్ డే ఇతివృత్తంగా "అన్‌మాస్కింగ్ ది అప్పీల్ : కౌంటరింగ్ నికోటిన్ అండ్ టొబాకో అడిక్షన్" లేదా "విజ్ఞప్తులను చేద్దాం : నికోటిన్, పొగాకు దురలవాటును వ్యతిరేకిద్దాం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతున్నది. పొగ తాగడమనే దురలవాటు వల్ల వ్యక్తి జీవితకాలం కనీసం 10 ఏండ్లు తగ్గుతుందని తేలడం ప్రమాద హెచ్చరికగా భావించాలి. స్టైల్‌గా పొగ పీల్చడం వల్ల అనారోగ్యాలు, ఆర్థిక భారం, ఆసుపత్రి బిల్లులు, సమాజంలో చెడు పేరు, కుటుంబాల్లో చీకట్లతో పాటు చివరికి అకాల మరణం లాంటివి ఉచితంగా వస్తాయని పొగరాయుళ్లు బుద్ధి తెచ్చుకోవాలి. పొగ తాగడం వల్ల చికాకు లేదా ఇర్రిటేషన్, పొగ పట్ల తీవ్రమైన కోరిక, చంచలత్వం, నిద్రలేమి లాంటి రోగ లక్షణాలు బయట పడడం, తర్వాత తీవ్రమైన ఊపిరితిత్తులు, హృద్రోగాలు, శ్వాస క్రియ రోగాలకు దారి తీస్తుంది. "పొగకు స్వస్తి పలుకుదాం – కొత్త జీవితాలను ప్రారంభిద్దాం" అంటూ శారీరక మానసిక ఆరోగ్యాలను ఆహ్వానిస్తూ, తన కోసమే కాదు తనను నమ్మిన వారి కోసం ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకుందాం. మన ప్రాణాలు తీయక ముందే మనమే పొగకు విడాకులిద్దాం. పొగకు లొంగకుండా మన జీవితాలను సుసంపన్నం చేసుకుందాం. పొగ దురలవాటు డబ్బుతో ముడిపడింది కాదని, కుటుంబ జీవితాలతో సంబంధాన్ని పెనవేసుకుందని తెలుసుకోవాలి. పొగను వదిలితే నీ ఆరోగ్యంతో పాటు పర్యావరణ ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని మరువరాదు. తమ బతుకులు పొగసూరక ముందే బుద్ధి తెచ్చుకొని పొగకు 'నో' చెబుదాం, ఆరోగ్యకర జీవితానికి 'ఎస్' చెబుదాం.

# వంటగ్యాస్ ఆందోళన... ప్రధాని మోదీ కీలక సమీక్ష

- మొదటి పేజి తరువాయి

ఉత్పత్తి కంపెనీలకు ఆదేశాలు జారీ చేసింది. ఇంధన ఉత్పత్తిపై ఆందోళనలు రేకెత్తుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక భేటీ నిర్వహించారు.విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరితో ఉన్నతస్థాయి చర్చలు జరిపారు. ఎల్పీజీ నిల్వాలు, సరఫరాపై సమీక్ష జరిపారు.కాగా ఐవోసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో కేంద్ర ప్రభుత్వం ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. కమర్షియల్ ఎల్పీజీ వాస్తవ అవసరాలను గ్యాస్ కంపెనీలు అందుకోవాల్సిందేనని ఇంధన కంపెనీలకు స్పష్టం చేసింది.ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో కొంత సంక్షోభం వాస్తవమే కానీ పెట్రోలియం ఉత్పత్తుల ప్రస్తుతానికి ఇబ్బంది లేదని కేంద్రం తెలిపింది. పశ్చిమాసియాలో యుద్ధానికి ముందు తరహాలోనే భారత రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని అన్నారు. దేశానికి వచ్చే 70 శాతం ఉత్పత్తులు హోర్ముజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర మార్గాల్లో వస్తున్నట్లు కేంద్రం తెలిపింది.

# బీసీసీఐ, ఐసీసీ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన సీఎం చంద్రబాబు

- మొదటి పేజి తరువాయి

అన్నారు.భవిష్యత్తులో క్రీడా రంగం అతిపెద్ద ఆదాయ వనరుగా మారబోతోందని చంద్రబాబు విశ్లేషించారు. ఒకప్పుడు నిధుల కోసం ఎదురుచూసిన బీసీసీఐ, ఐసీసీ వంటి క్రికెట్ బోర్డులు ఇప్పుడు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలుగా ఎలా ఎదిగాయో గమనించాలని అన్నారు. ఇదే తరహాలో ఇతర క్రీడలు కూడా వాణిజ్యపరంగా మారే అవకాశాలను అందిపుచ్చుకోవాలని, అమరావతిలో నిర్మించే స్పోర్ట్స్ సిటీ మాస్టర్ ప్లాన్ ఈ దిశగా ఉండాలని తెలిపారు.రాజధానిలో పెట్టుబడులు పెట్టేందుకు పలు ప్రముఖ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని, వారితో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉండాలని చంద్రబాబు అన్నారు. "గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మా ప్రభుత్వ హయాంలో సైబర్ సిటీలో పెట్టుబడులు పెట్టలేకపోయినందుకు డీఎల్ఎఫ్ వంటి సంస్థలు ఇప్పుడు బాధపడుతున్నాయి. అమరావతిలో ఆ అవకాశాన్ని వదులుకోకూడదని భావిస్తున్నాయి. ఇది మన ప్రభుత్వానికి ఉన్న విశ్వసనీయత. ఈ బ్రాండ్‌ను మరింతగా పెంచాలి" అని సూచించారు.ఓవైపు రాజధానిలో పనులను వేగవంతం చేస్తూనే, మరోవైపు పెట్టుబడిదారులను ఆకర్షించే ప్రక్రియ కొనసాగాలని స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మించబోయే తెలుగు కల్చరల్ సెంటర్‌కు మంచి పేరును పరిశీలించాలని, ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ కోసం ఒక పెద్ద కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**సీఆర్డీఏ అథారిటీ ఆమోదాలు**

ఈ సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలకు అథారిటీ ఆమోదముద్ర వేసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) కార్యాలయానికి 80 సెంట్ల భూమి, పరిహారంగా తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి 3 ఎకరాలు, పంచాయితీరాజ్ పరిధిలోని ఏపీఎస్ఐఆర్డీకి 5 ఎకరాల భూమి కేటాయింపులకు ఆమోదం లభించింది.

వీటితో పాటు ఏపీ సచివాలయం, హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2,316 కోట్లకు, రూ.119 కోట్ల వ్యయంతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు.

ఈ సమావేశంలో మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంక్షోభంలో పాకిస్థాన్

- మొదటి పేజి తరువాయి

ఊపిరాడనీ యకుండా చేస్తున్నాయి. ముఖ్యంగా ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ దాడుల ప్రభావంతో చమురు దిగుమతులు ప్రియమవ్వడంతో, దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రధాని షెహబాజ్ షరీఫ్ అత్యంత కఠినమైన పొదుపు చర్యలు ప్రకటించారు. గల్ఫ్ దేశాల నుంచి వచ్చే చమురు సరఫరాపైనే తమ దేశం ఆధారపడి ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో ఖర్చులను తగ్గించుకోక తప్పదని ఆయన స్పష్టం చేశారు. ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు ప్రభుత్వ కార్యాలయాలు ఇకపై వారానికి నాలుగు రోజులు (సోమవారం నుంచి గురువారం వరకు) మాత్రమే పనిచేస్తాయి. అయితే బ్యాంకులు, ఆసుపత్రులు, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు ఈ నిబంధన వర్తించదు. వచ్చే రెండు వారాల పాటు స్కూళ్లు, కాలేజీలు మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఉన్నత విద్యా సంస్థలు తరగతులను ఆన్‌లైన్‌లో నిర్వహించాల్సి ఉంటుంది. ప్రభుత్వ, అధికారిక వాహనాలకు ఇచ్చే పెట్రోల్ కోటాను 50 శాతానికి తగ్గించారు. అలాగే రాబోయే రెండు వారాల పాటు 60 శాతం ప్రభుత్వ వాహనాలను రోడ్డెక్కించబోమని ప్రధాని తెలిపారు. అంబులెన్స్‌లు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌కు దీని నుంచి మినహాయింపు ఇచ్చారు.

మంత్రులు, సలహాదారులు రాబోయే రెండు నెలల పాటు ఎటువంటి జీతాలు తీసుకోరు. పార్లమెంటు సభ్యులందరికీ 25 శాతం, రూ. 3 లక్షల కంటే ఎక్కువ సంపాదించే ప్రభుత్వ ఉద్యోగులకు 20 శాతం

జీతాల్లో కోత విధించారు. ప్రధాని, ముఖ్యమంత్రులు, గవర్నర్లు సహా అందరు ప్రజాప్రతినిధులు, అధికారుల విదేశీ పర్యటనలపై పూర్తి నిషేధం విధించారు. కేవలం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే అనుమతి ఉంటుంది.

# ఇండిగో వరుస వైఫల్యాలు.. కంపెనీ సీఈవో రాజీనామా

- మొదటి పేజి తరువాయి

ఈ నిబంధనలు పైలట్‌ల వారపు విశ్రాంతి సమయాన్ని 36 గంటల నుంచి 48 గంటలకు పెంచాయి. ఇది పైలట్‌ల అలసట రిస్క్‌ను తగ్గిస్తుంది. ఈ మార్పులు విమాన ప్రయాణాల భద్రతను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మెరుగుపరచాలని లక్ష్యంగా చేసిన ప్రయత్నం. ఈ నిబంధనల గురించి రెండు సంవత్సరాల ముందు నుంచే పూర్తి అవగాహన ఉన్నప్పటికీ, కొత్త నిబంధనలకు అనుగుణంగా తగినంత మంది సిబ్బందిని సమకూర్చుకోవడంతోపాటు రోస్టరింగ్ వ్యవస్థను మెరుగుపరచడంలో ఇండిగో నిర్లక్ష్యం వహించింది. భారతదేశంలో అత్యధిక విమానాలను నడుపుతున్న సంస్థగా, సిబ్బంది కొరతను సరిచేయడానికి ఇండిగో ప్రణాళికా లోపం సంస్థ కార్యకలాపాలను ఒక్కసారిగా కుప్పకూల్చింది.

**డీజీసీఏ వైఫల్యం**

దేశ పౌర విమానయాన భద్రతకు అత్యున్నత బాధ్యత వహించే డీజీసీఏ చర్యలు ఈ సంక్షోభంలో అసమర్థతను చూపించిందని నిపుణులు విమర్శిస్తున్నారు. డీజీసీఏ, ఇండిగోకు షోకాజ్ నోటీసు ఇవ్వడం న్యాయపరమైన చర్య అయినప్పటికీ, వేలాది విమానాలు రద్దై, ప్రయాణీకులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయిన తర్వాత మాత్రమే డీజీసీఏ స్పందించింది.

ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్1937 ప్రకారం డీజీసీఏ సంస్థకు విమానయాన ఆపరేటర్‌పై భారీ జరిమానాలు విధించే అధికారం లేదా ఎయిర్ ఆపరేటర్స్ పర్మిట్ రద్దు చేసే అధికారం ఉంది. ఈ జాప్యం డీజీసీఏ వ్యవస్థాపరమైన పర్యవేక్షణ వైఫల్యాన్ని తెలియజేస్తుంది. ముందస్తు తనిఖీ చేయడంలో విఫలమవడం, డీజీసీఏ తన ప్రాథమిక భద్రతా విధులను పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్టేనని విమర్శలు వచ్చాయి.

**ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం**

దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో చట్టపరమైన బాధ్యతతో పాటు నైతిక బాధ్యత వహించాలి. నిబంధనల అమలుకు తగిన ఏర్పాట్లు చేయడంలో విఫలమవడం అనేది కేవలం నిర్వహణ లోపం కాదు. ఇది 'ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం'గా పరిగణించవచ్చు. ఎందుకంటే, తమ అధిక లాభాలను కాపాడుకోవడానికి, ఇండిగో భద్రతా నిబంధనల అమలును ఆలస్యం చేసిందని, తద్వారా సంస్థ విమానయాన చట్టాలను ఉల్లంఘించిందని స్పష్టం చేస్తోంది. న్యాయ పదజాలంలో 'రెస్ ఇప్సా లోక్విటూర్' అనే సూత్రం ఇక్కడ వర్తిస్తుంది. అంటే, నష్టం జరగడానికి సంస్థ నిర్లక్ష్యమే కారణమని స్పష్టంగా తెలుస్తోంది. ఈ నిబంధనల ఉల్లంఘన విమానయాన చట్టాల క్రింద ఇండిగో విశ్వసనీయతను తీవ్రంగా దెబ్బతీసింది.

డీజీసీఏ సీఏఆర్? (పౌర విమానయాన అవసరాలు) సెక్షన్ 3, సిరీస్ ఎం, పార్ట్ ×ం అనేది విమాన ప్రయాణానికి నిరాకరించినప్పుడు, విమానాలు రద్దు అయినప్పుడు, ఆలస్యం అయినప్పుడు ప్రయాణీకులకు విమానయాన సంస్థలు అందించవలసిన సౌకర్యాలు, పరిహారం గురించిన నియమావళి ప్రకారం అందించాల్సిన నష్టపరిహారం, రిఫండ్‌లతో పాటు ఇతర సౌకర్యాలను సకాలంలో అందించడంలో కూడా ఇండిగో వైఫల్యం చెందింది. ఈ వైఫల్యం కారణంగా ఇండిగో కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్ 2019 కింద 'సేవా లోపం'కు పూర్తి బాధ్యత వహించాలి.

# భారతి సిమెంట్‌కు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా జగన్ పాలన సాగించాడు

- మొదటి పేజి తరువాయి

మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో విమర్శించారు. సిమెంట్ ధరను కృత్రిమంగా పెంచి ప్రజాధనాన్ని తన కంపెనీకి మళ్లించారని, అదే సమయంలో తన మీడియా సంస్థ అయిన సాక్షికి వందల కోట్ల రూపాయల ప్రకటనలు ఇచ్చుకున్నారని ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

**భారతి సిమెంట్‌కు రూ.165 కోట్ల లబ్ధి**

జగన్ తన అధికారాన్ని పూర్తిగా దుర్వినియోగం చేశారని పార్థసారథి ధ్వజమెత్తారు. "రాష్ట్రానికి ఆదాయం తెచ్చే మార్గాలను గాలికొదిలేసిన జగన్, తన కంపెనీల ఆదాయానికి మాత్రం ఎలాంటి లోటు రాకుండా చూసుకున్నారు. భారతి సిమెంట్‌కు లబ్ధి చేకూర్చేందుకు సిమెంట్ బస్తాపై రూ.3 పెంచి, ప్రజలపై ఏకంగా రూ.165 కోట్ల భారం మోపారు. ఈ నిర్ణయంతో భారతి సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం మూడు రెట్లు పెరిగింది. మరోవైపు, సాక్షి పత్రికకు ప్రకటనల రూపంలో రూ.400 కోట్లకు పైగా కట్టబెట్టారు. ప్రత్యేక జీవోలు జారీ చేసి వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో బలవంతంగా సాక్షి పత్రికను కొనిపించారు. దీన్నిబట్టి ఆయన పాలన ఎవరి కోసం సాగిందో స్పష్టమవుతోంది" అని పార్థసారథి విమర్శించారు.

**ఆర్థిక విధ్వంసానికి కాగ్ నివేదికే సాక్ష్యం**

జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, ఆయన సృష్టించిన ఆర్థిక విధ్వంసానికి కాగ్ నివేదికే సాక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రం మొత్తం రూ.9.70 లక్షల కోట్ల అప్పు చేసిందని, ఈ అప్పులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏటా రూ.71,800 కోట్లు అసలు, వడ్డీల రూపంలో చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

"ఇప్పుడు అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చుని, కూటమి ప్రభుత్వంపై జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.87 వేల కోట్లు అప్పు చేసిందని దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ కాగ్ నివేదిక ప్రకారం ఆ ఏడాదిలో మొత్తం అప్పు రూ.81 వేల కోట్లు. అందులో తొలి మూడు నెలలు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వమే రూ.27,025 కోట్లు అప్పు చేసింది. ఆ తర్వాత తొమ్మిది నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.53 వేల కోట్లు మాత్రమే అప్పు చేసింది. జగన్ చేసిన అప్పులతో ఆస్తులు సృష్టించలేదు, కానీ మేం మూలధన వ్యయం కింద రూ.16 వేల కోట్లు ఖర్చుచేసి భవిష్యత్ తరాలకు ఆస్తులను అందిస్తున్నాం" అని పార్థసారథి వివరించారు.

**సంక్షేమం, అభివృద్ధిలో ముందున్నాం**

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలులో రాజీ పడటం లేదని మంత్రి తెలిపారు. "జగన్ హయాంలో ఐదేళ్లలో అమ్మ ఒడికి రూ.26 వేల కోట్లు ఖర్చు చేస్తే, మా ప్రభుత్వం ఐదేళ్లలో రూ.35 వేల కోట్లు ఖర్చు చేయనుంది. సామాజిక పింఛన్లకు జగన్ రూ.58,500 కోట్లు ఖర్చు చేస్తే, మేం కేవలం 20 నెలల్లోనే రూ.58,654 కోట్లు చెల్లించాం. చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో రాష్ట్రంలో మళ్లీ విశ్వసనీయత పెరిగింది. జగన్ పాలనలో వెళ్లిపోయిన కంపెనీలు తిరిగి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నాయి. ఇప్పటికే 20 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చి, 20 నెలల్లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. తద్వారా 6.50 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం. ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే మా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు.అన్నం పెట్టే రైతులను సైతం జగన్ మోసం చేశారని, ధాన్యం కొనుగోలు బకాయిలు రూ.1600 కోట్లు చెల్లించకుండా వెళ్ళిపోయారని పార్థసారథి మండిపడ్డారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తోందని తెలిపారు. పోలవరం, అమరావతి వంటి కీలక ప్రాజెక్టులను నాశనం చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను పక్కదారి పట్టించి రాష్ట్రాన్ని ఐదేళ్లు వెనక్కి నెట్టిన జగన్, ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టాలని చూడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.

# జంట హత్యల కేసులో పిన్నెల్లి వెంకట్రామిరెడ్డికి చుక్కెదురు

పల్నాడు జిల్లా గుండ్లపాడులో సంచలనం సృష్టించిన జంట హత్యల కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ నేత పిన్నెల్లి వెంకట్రామిరెడ్డికి న్యాయస్థానంలో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌ను గురజాల కోర్టు సోమవారం కొట్టివేసింది. కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని బెయిల్ మంజూరు చేయలేమని న్యాయమూర్తి స్పష్టం చేశారు.గతేడాది గుండ్లపాడుకు చెందిన జవిశెట్టి వెంకటేశ్వర్లు, ఆయన సోదరుడు కోటేశ్వరరావు హత్యకు గురయ్యారు. తెలంగాణలోని హుజూర్‌నగర్‌లో ఒక వివాహానికి హాజరై బైక్‌పై తిరిగి వస్తుండగా, వెల్దుర్తి మండలం బొదిలవీడు సమీపంలో వారిని వాహనంతో ఢీకొట్టి హతమార్చారు. ఈ హత్యల వెనుక పిన్నెల్లి సోదరుల ప్రమేయం ఉందని ఆరోపణలు రావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ కేసులో పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఏ–7 నిందితుడిగా ఉన్నారు. ఆయన తరఫున దాఖలైన బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన గురజాల కోర్టు, కేసు పూర్వాపరాలను, గాంభీర్యాన్ని దృష్టిలో ఉంచుకొని బెయిల్‌ను తిరస్కరించింది. తాజా తీర్పుతో వెంకట్రామిరెడ్డి జైలులోనే కొనసాగనున్నారు.

## ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిల్

# సమావేశం రసాభాస...

ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మంగళవారం రసాభాసగా మారింది. కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం జరిగింది. రెండు పార్టీల కౌన్సిలర్లు పరస్పరం చొక్కాలు పట్టుకుని, బాహాబాహీకి దిగారు. ఇరు పార్టీల గందరగోళం మధ్యనే ఛైర్‌పర్సన్ అనూష 'అజెండా పాస్' అంటూ ప్రకటన చేసి తన ఛాంబర్‌లోకి వెళ్లిపోయారు. అయితే చర్చ లేకుండానే అజెండాను ఎలా పాస్ చేస్తారని బీజేపీ కౌన్సిలర్లు ఛైర్‌పర్సన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఛైర్‌పర్సన్ ఛాంబర్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఛైర్‌పర్సన్, కాంగ్రెస్ కౌన్సిలర్లు బయటకు రాకుండా బీజేపీ కౌన్సిలర్లు అడ్డుకున్నారు. పోలీసులు జోక్యంతో ఛైర్‌పర్సన్ బయటకు వచ్చారు. దీంతో దాదాపు మూడు గంటల పాటు అక్కడ ఉద్రిక్తత నెలకొంది. కాగా, నీటి సమస్యపై చర్చించాలని బీజేపీ కౌన్సిలర్లు డిమాండ్ చేయడం ఉద్రిక్తతకు దారి తీసింది. కాంగ్రెస్ కౌన్సిలర్ అజయ్, బీజేపీ కౌన్సిలర్ రాకేష్ మధ్య తోపులాట చోటు చేసుకుంది. పాలకవర్గం సభను నామమాత్రంగా నిర్వహిస్తున్నారని బీజేపీ కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు.

# అది ఫేక్ ప్రచారం... వాటిని నమ్మొద్దు

- మొదటి పేజి తరువాయి

అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. రాష్ట్రంలో హిందూ దేవాలయాల విధ్వంసం జరుగుతున్నట్లు వైసీపీ ఫేక్ ముఠా ప్రచారం చేస్తోంది... ఇందులో ఎలాంటి వాస్తవం లేదు... వీటిని నమ్మొద్దు... ప్రజల మధ్య కులం, మతం, ప్రాంతం పేరుతో అలజడి రేపేందుకు యత్నిస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు."అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణం సందర్భంగా తీసిన వీడియోలతో ఫేక్ ప్రచారం చేస్తున్నారు. దేవాలయ గర్భాలయం, విమానగోపురం, అర్థ మండపం రాతి నిర్మాణపు పనులు 60 శాతం పూర్తయ్యాయి. దేవస్థానం వైదిక కమిటీ సభ్యుల తీర్మానం ప్రకారం, ఆగమ సలహాదారుల సూచనల మేరకు ఫిబ్రవరి 28న శాస్త్రోక్తంగా పాత ఆలయాన్ని తొలగించారు. ఫేక్ ప్రచారం చేస్తున్న వైసీపీ పేటియం బ్యాచ్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రజలు నిజానిజాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను" అంటూ నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

# ప్రభుత్వానికి తలవంచని ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ

- మొదటి పేజి తరువాయి

బలోపేతం చేసింది నెహ్రూజీనే అని ఇప్పుడు చెబుతున్నారు" అని ప్రియాంక వ్యాఖ్యానించగా, ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ మద్దతు తెలిపారు. అనంతరం రాహుల్ గాంధీని సమర్థిస్తూ, "గత 12 ఏళ్లుగా ఈ ప్రభుత్వం ముందు తలవంచని వ్యక్తి ఈ దేశంలో ఒక్కరే ఉన్నారు. ఆయనే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. ఎందుకంటే లోక్‌సభ నాయకుడు నిజం మాట్లాడటానికి వెనుకాడరు. కానీ, వారు (ప్రభుత్వం) నిజాన్ని జీర్ణించుకోలేరు" అని ప్రియాంక అన్నారు.అంతకుముందు, స్పీకర్‌కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన తీర్మానంపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు స్పందించారు. రాజ్యాంగం ప్రకారం చట్టాలు, నిబంధనలకు అధికార, ప్రతిపక్ష సభ్యులందరూ కట్టుబడి ఉండాలని అన్నారు. "ఏ వ్యక్తి అయినా తనను తాను అన్నింటికీ అతీతుడిగా భావించినప్పుడు, అతడిని నిలదీయడం చాలా ముఖ్యం" అని రాహుల్ గాంధీని ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు.

# 'ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ మెటీరియల్ హబ్'గా ఏపీ

- మొదటి పేజి తరువాయి

పార్క్ (ఏడాదికి 15 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం), అనకాపల్లిలో రేర్ ఎర్త్ కారిడార్ (ఏడాదికి 25,000 టన్నుల ఉత్పత్తి లక్ష్యం), మచిలీపట్నంలో సమగ్ర టైటానియం, రేర్ ఎర్త్ కారిడార్‌లను ఏర్పాటు చేయాలని తమ ప్రతిపాదనలను సీఎం ముందుంచారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, గనులు, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కల్తీ ని ప్రమాదంగా చూపేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర

## కల్తీ పాల బాధితులను పరామర్శించిన మాజీ ఎంపీ మార్గాని భరత్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 10:** నాటకాలు వేయడానికి సమయం ఉంది కానీ చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, మంత్రి సత్య కుమార్ లు కల్తీ పాల బాధితులను పట్టించుకోవడానికి సమయం లేదని అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ విమర్శిం చారు. మంగళవారం బొల్లినేని ఆసుపత్రిలో కల్తీ పాల బాధితులను మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శించారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పథకం ప్రకారం జరిగిన పాల కల్తీ వ్యవహారాన్ని ప్రమాదం కరంగా జరిగిందనేదిగా చిత్రీకరించెందుకు కుటమి నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. బాధితుల శాంపిళ్ళు నేషనల్ ఫోరెన్సిక్ లేబరేటరీకి ఎందుకు పంపలేదని ప్రశ్నించారు. ఈ వ్యవ హారాన్ని సిబిఐకి అప్పగించాలని నిజానిజాలు వెల్లడవుతాయని, పోలీసులు అన్ని రకాలుగా దర్యాప్తు జరపాలన్నారు. పాలలో యూరియా, ఫార్మాలిన్, పురుగుల మందు ఏది కలిపారో అన్న సంగతి ఇప్పటివరకు స్పష్టం కాలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ మిల్క్ ప్రొక్యూర్ మెంట్ యాక్ట్ తీసుకొచ్చారని, ఆ చట్టాన్ని అమలు చేయడం లేదన్నారు.

ల్యాబ్ ల నుంచి రిపోర్టు రావడానికి వారాలు ఎందుకు పడుతుందని, ప్రభుత్వం హైడ్రామా ఆడుతోందన్నారు.

బాధిత కుటుంబాలకు 25 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలన్నారు. ఈ వ్యవహారంపై హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు.

తనికీల గురించి ప్రశ్నిస్తేఫుడ్ సేఫ్టీ అధికారులు తమకు స్టాఫ్ లేరనడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ రుడా చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు, పార్టీ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.


పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి


# అడ్డతీగల మండలంలో ఎక్సైజ్ దాడులు...



**అడ్డతీగల, పెన్ పవర్, మార్చి 10:** రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల అడ్డతీగల మండలం లో మంగళవారం రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ సిఐ వారి సిబ్బంది మరియు రంపచోడవరం ఈ( ఎస్ పి ఎఫ్ ) ఇన్స్పెక్టర్ ఇంద్రజిత్ మరియు వారి సిబ్బంది కలిసి ఉమ్మడిగా అడ్డతీగల మండలం గొంటువానిపాలెం గ్రామంలో నిర్వహించిన దాడులలో ఏలేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలో నాటు సారాయి తయారు చేయుచున్న శిబిరంపై దాడి చేసి 400 లీటర్లు పులిసిన బెల్లపు వూట ను ధ్వంసం చేసి 35 లీటర్ల నాటు సారాయిని స్వాధీన చేసుకొని, నాటు సారాయి తయారు చేయుచున్న ఒక వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని, రంపచోడవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు. రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎటువంటి నాటు సారాయి అమ్మకాలు జరిపిన తయారుచేసిన, సమాచారం ఉన్న యెడల రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు

# మెనూలో లోపాలు సహించేది లేదు





## ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

**గంగవరం/ దేవి పట్నం, పెన్ పవర్, మార్చి 10** :విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన మెనూలో ఎలాంటి లోపాలు ఉన్నా సహించేది లేదని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్ మిరియాల శిరీషాదేవి హెచ్చరించారు. నాణ్యత లేని ఆహార పదార్థాలు సరఫరా చేసిన గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంగళవారం దేవీపట్నం మండలంలోని పలు పాఠశాలలు, వసతి గృహాలపై ఆమె ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవీపట్నం మండలం పోతవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల విద్యార్థులకు పాడైపోయిన గుడ్లు అందించిన ఘటనపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డులు పరిశీలించగా రికార్డు ప్రకారం 181 గుడ్లు ఉండాల్సి ఉండగా తేడా ఉన్నట్లు గుర్తించారు. ఈ విషయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రామకృష్ణ దొర, వంటమనిషి రామలక్ష్మిలకు ఆమె హెచ్చరిక జారీ చేశారు. గుత్తేదారులు సకాలంలో పూర్తి నాణ్యతతో ఉన్న సరుకులు మాత్రమే సరఫరా చేయాలని, నాణ్యత లేని సరుకులు అందిస్తే వెంటనే తిరస్కరించాలని సూచించారు. నిర్లక్ష్యం ఎవరిదైనా తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పాఠశాలలో ఉన్న అన్ని ఆహార పదార్థాలను పరిశీలించి కాలం చెల్లిన వస్తువులు ఉపయోగించవద్దని ఆదేశించారు. ఈ విషయాన్ని ఐటిడిఎ పీవో మరియు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అవసరమైతే గుత్తేదారులను మార్చే అంశాన్ని కూడా పరిశీలిస్తామని పేర్కొన్నారు. అనంతరం దామనపల్లి ఆశ్రమ బాలికల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. ఉత్తీర్ణత శాతం పెంపుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో కోతుల సమస్య, క్రీడా మైదానం లెవెలింగ్, ప్రహరీ గోడలపై ఫెన్సింగ్ ఏర్పాటు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె. సత్యనారాయణ, సహాయ గిరిజన సంక్షేమ అధికారి జల్లి శంభుడు, ప్రధానోపాధ్యాయురాలు బి. చంద్రకళతో పాటు మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కూటమి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# మార్చి 12న జిల్లాకు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ

## ఆర్ బి అతిథి గృహంలో “జన్ సున్వాయి” ఫిర్యాదుల స్వీకరణ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 10:** మహిళల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన్ సున్వాయి”స్పెషల్ డ్రైవ లో భాగంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ ఈ నెల 12వ తేదీ (గురువారం) నగరానికి రానున్నారని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి టి. శ్రీదేవి మంగళవారం తెలిపారు. మార్చి 12 ఉదయం స్థానిక ఆర్ & బి అతిథి గృహంకు చేరుకుని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని (తూర్పు గోదావరి, కాకినాడ, డా బి ఆర్ అంబేద్కర్, పోలవరం (రంపచోడవరం) జిల్లాలకు చెందిన బాధిత మహిళల సమస్యలను స్వయంగా తెలుసుకుంటారని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్, బి అతిథి గృహంలో నూతనంగా ఏర్పాటు చేసిన సమావేశ మందిరంలో మహిళల నుంచి అర్జీలను స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. గృహహింస, వేధింపులు , ఇతర అన్యాయాలకు గురైన మహిళలు ఈ “జన్ సున్వాయి” స్పెషల్ డ్రైవ్లో తమ ఫిర్యాదులను సమర్పించవచ్చని ఆమె తెలిపారు. అందిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసి మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ ఆధ్వర్యంలో వేగవంతంగా పరిష్కారం కల్పించే చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని బాధిత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా యంత్రాంగం, లీగల్ సెల్, పోలీస్ శాఖ ప్రతినిధులు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

# నగరపాలక సంస్థ సిటీ ప్లానింగ్ విభాగంలో ఏసీబీ సోదాలు



- డీఎస్పీ, 3 సి ఐలు , 20 మంది పోలీసులు రికార్డులు పరిశీలన
- బి పి ఎస్ పథకంలో ప్రభుత్వ ఆదాయానికి గండి, ఆర్థిక అవకతవకల ఆరోపణలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 10** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ లలో ప్లానింగ్ విభాగాల్లో మంగళవారం ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో రా.జమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ లో సిటీ ప్లానింగ్ విభాగంలోనూ ఏసీబీ సోదాలు జరిగాయి. సిటీ ప్లానర్ జీవీఎస్ఎన్ మూర్తి కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ సోదాలు జరుగుతూనే ఉన్నాయి. దశాబ్దాలుగా కార్పొరేషన్ లో సిటీ ప్లానింగ్ విభాగం లోని అధికారులు, సిబ్బంది అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని, ఆ మేరకు ప్రభుత్వం ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపణలు వెల్లు వెత్తుతున్న సంగతి విధితమే. కూటమి ప్రభుత్వం ఇటీవల నగరాల్లోనూ, పట్టణాల్లోనూ బిల్డింగుల పీనలైజేషన్ స్కీమ్ (బిపిఎస్) అమలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పథకం సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను, సంబంధిత వర్గాలను అమలు గడువు ను ఒకసారి ప్రభుత్వం పొడిగించింది, పొడిగించిన గడువు కూడా మంగళవారంతో ముగిసింది. ఈ పథకం అడ్డం పెట్టుకొని సిటీ ప్లానింగ్ విభాగంలో కొంతమంది సిబ్బంది దళారీల అవతారం ఎత్తి బిల్డింగుల అక్రమ నిర్మాణాలకు పాల్పడిన యజమానుల నుంచి ముడుపుల మత్తులో పడి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని ఆరోపణలు వస్తున్నాయి. ప్లాన్ ప్రకారం కొన్ని అనుమతులు తీసుకొని అనధికారకంగా అదనపు అంతస్తులు నిర్మించుకోవడం, పథకానికి ముందు నిర్మించిన భవనాల నిర్మాణాలను, పథకం గడువు లోపల భవనాలు నిర్మించినట్లు నకిలీ పత్రాలు సృష్టించి ఆ మేరకు లబ్ధి పొందడం , ప్రభుత్వానికి రావాల్సిన ఆస్తి వేల్యూషన్లను ఉద్దేశ పూర్వకంగా తగ్గించడం, పలు రకాలుగా ఆర్థిక అవకతవకులు జరిగినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి . అయితే ఈ పరిస్థితి రాష్ట్రంలో అన్ని మున్సిపల్ కార్పొరేషన్ లోన్ ఉందని తెలుస్తోంది. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా ఏసీబీ దాడులు కొనసాగుతున్నాయని తెలుస్తుంది.

రాజమహేంద్రవరం ఏసీబీ డిఎస్పి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు సతీష, వాసు కృష్ణ , భాస్కర్ లు, మరో 20 మంది కానిస్టేబుళ్లు సిటీ ప్లానింగ్ విభాగంలోని అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అవసరమైన రికార్డులను, కంప్యూటర్ హార్డ్వేర్ డిస్క్ లను, సిబ్బంది ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. అనంతరం డిఎస్పి మీడియాతో మాట్లాడుతూ సో దాల నివేదికను ఉన్నత అధికారులకు నివేదిస్తామని స్పష్టం చేశారు. ఆలస్యంగా నైనా ప్రభుత్వం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయలపై ప్రధానంగా సిటీ ప్లానింగ్ విభాగాలపై ఏసీబీ సోదాలు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు


01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


# మావుళ్ళమ్మ అమ్మవారి జాతర కార్యక్రమంలో పాల్గొన్న బొడ్డు





**సీతానగరం, పెన్ పవర్, మార్చి 10:** సీతానగరం మండలంలోని సీతానగరం గ్రామ దేవత మావుళ్ళమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రుడా చైర్మన్ తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి మంగళవారం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలిత ఆయనను ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు కేరళ డ్రమ్స్ వాయిద్యాలతో పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికారు. పండితులు వేదమంత్రాలతో మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయం వరకు ఘనంగా ఊరేగింపుతో దారి పొడవున పూల వర్షం కురిపించారు. ఆయన ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సేవ చేస్తూనే ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గెడ్డం తిమ్మారావు, వలవల రాజా, సింగవరం గ్రామ సర్పంచ్ సంగన చిన పోసియ్య, సోషల్ మీడియా కన్వీనర్ పుక్కాల శ్రీనివాస్, కొండేపూడి సొసైటీ అధ్యక్షుడు కాంద్రు శేఖర్, గంటా రామకృష్ణ, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తాం






**జిల్లా విద్యాశాఖ అధికారి రామకృష్ణారావు**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ మార్చి 10 :**పోలవరం జిల్లాలో ఈ నెల 16 నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, మాస్ కాపీయింగ్‌కు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రామకృష్ణారావు తెలిపారు.మంగళవారం రంపచోడవరంలోని ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్ఎస్‌సీ మరియు ఏపీఓఎస్ఎస్ పరీక్షల నిర్వహణపై మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సీఎస్‌డీఓలు మరియు పరీక్షల సంబంధిత అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్. శశికుమార్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండగయ్య, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, ఇన్‌స్ట్రక్టర్ రత్నకుమార్, డీఎల్ఓ సి. విజయేంద్రరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఇఓ రామకృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలో మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అలాగే మార్చి 16 నుంచి 28 వరకు ఓపెన్ ఇంటర్ మరియు ఓపెన్ పదవ తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షల కోసం మొత్తం 72 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, 4,184 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.అలాగే ఓపెన్ ఇంటర్ పరీక్షలకు 608 మంది అభ్యర్థులు హాజరుకానుండగా, ఇందుకు 5 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓపెన్ పదవ తరగతి పరీక్షలకు 414 మంది అభ్యర్థులు హాజరుకానుండగా, ఇందుకు 3 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సిట్టింగ్ ఏర్పాట్లు, ఫర్నిచర్, త్రాగునీరు, టాయిలెట్లు, వైద్య సదుపాయాలు వంటి అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని ఇన్విజిలేటర్లు మరియు చీఫ్ సూపరింటెండెంట్లకు సూచించారు.గత సంవత్సరం కంటే ఈసారి మాస్ కాపీయింగ్‌కు ఎలాంటి అవకాశం లేకుండా ప్రతి పరీక్షా కేంద్రానికి ప్రత్యేక అధికారిని అదనంగా నియమించినట్లు చెప్పారు. పరీక్షా కేంద్రాలకు ఉదయం 8.50 గంటల వరకు మాత్రమే విద్యార్థులను అనుమతిస్తామని, ఉదయం 10 గంటల తర్వాత ఎవరినీ కేంద్రాల్లోకి అనుమతించబోమని తెలిపారు. పరీక్షా పత్రాలను స్టోరేజ్ పాయింట్ నుంచి కేంద్రాలకు కట్టుదిట్టమైన భద్రతతో తరలించనున్నట్లు పేర్కొన్నారు.అధికారులు, ఉపాధ్యాయులు అందరూ సమన్వయంతో పని చేసి పరీక్షలను సజావుగా నిర్వహించాలని ఆయన కోరారు. జిల్లాలో గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెరిగేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఏ.ఎల్. నరసింహారావు, ఆర్.ఎల్. శ్రీనివాసరావు, జి. సుబ్రహ్మణ్యం, ముత్యాలరావు, సత్యనారాయణ, చీఫ్ సూపరింటెండెంట్లు, సీఎస్,డీఓలు, ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వైద్యాన్ని చేరువ చేస్తున్న కూటమి ప్రభుత్వం

**ధవలేశ్వరం పి.హెచ్.సి లో హెచ్.పి.వి వ్యాక్సిన్ లో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 10:**పేద ప్రజలకు వైద్యాన్ని చేరువ చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. మంగళవారం ధవలేశ్వరం గ్రామంలో పి.హెచ్.సి లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏర్పాటుచేసిన హెచ్.పి.వి వ్యాక్సిన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర హెల్త్ వింగ్ ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవి రామ్ కిరణ్, స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ భారతదేశంలో క్యాన్సర్ వ్యాధి విజృంభిస్తుందని, చిన్న వయసులోనే మరణించడం జరుగుతుందన్నారు. మహిళల్లో ఎక్కువ శాతం గర్భాశయ క్యాన్సర్లను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రణాళికతో ముందస్తుగా వ్యాక్సిన్ అందించడం జరుగుతుం దన్నారు.14 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలందరికీ ఖరీదైన వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తు న్నామని తెలిపారు. ధవళేశ్వరం పీహెచ్సీ సెంటర్ కు త్వరలోనే వెయిటింగ్ హాల్, సౌకర్యాలు కల్పించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఆర్.వి.వి సత్యనారాయణ, జి.రోహిత, రూరల్ మండలం తెదేపా అధ్యక్షులు ప్రసాద్, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందురి అప్పారావు, ఆళ్ళ ఆనందరావు, పుక్కళ్ళ రాజు, సావాడ శ్రీనివాస్ రెడ్డి, ఎర్రమోతు ధర్మరాజు, పల్లా రామస్వామి, ఇళ్ల రాంబాబు, బత్తిన ఏడుకొండలు, నీలి కోటేశ్వర రావు,కొడమంచిలి సూర్య, దాసరి చిన్న రమణ, దొడ్డి బాబ్జి, ఎల్లపు పాండు రంగరావు, నాళ్ళ రమేష్, బత్తిన ప్రసాద్, కింతాడా శివ శంకర్, బీజేపీ నాయకులు ఒంటెద్దు స్వామి గుర్రాల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రీబాయి పూలే కు నివాళులు అర్పించిన భరత్ రామ్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ , మార్చి 10:**సంఘ సంస్కర్త సావిత్రి భాయి పూలే వర్ధంతి వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆమె చిత్రపటానికి పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సావిత్రీబాయి పూలే వర్ధంతి సందర్భంగా, ఆమె సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె ఆశయాలను కొనసాగించాలని భరత్

ఆన్నారు. సావిత్రీబాయి భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దారు. సావిత్రీబాయి పూలే మహారాష్ట్ర సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో, 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించింది. ఆమె తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారన్నారు.

సావిత్రిబాయి సంఘ సంస్కర్తగా, రచయిత్రిగా కూడా నిలిచారు. 1854లో ఆమె తన కవితా సంపుటి 'కావ్యపూలే'ను ప్రచురించిందన్నారు.

1896-97లో సంభవించిన తీవ్ర కరువు, ప్లేగు వ్యాధి సోకిన పేదలకు సేవ చేసి, చివరికి ఆ ప్లేగు వ్యాధే ఆమెకి సోకి 1897 మార్చి 10న మరణించిందన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యార్థినులు ఏకాగ్రతతో పరీక్షలు వ్రాస్తే విజయం మనదే

**విద్యార్థినులకు పరీక్ష కిట్లు పంపిణీలో ఆదివాసీ జేఏసీ నాయకులు పిలుపు,**





**దేవీపట్నం/ గోకవరం మార్చి 10 :--** ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో దృష్టిసారించి చక్కగా చదువుకుంటే విజయం మన సొంతం అవుతుందని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏ.టి.ఏ) మండల నాయకులు చిచ్చడి శేషారావు,సోడే కన్నం రాజు,ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్,రాష్ట్ర కార్యదర్శి కారం రామన్నదొర లు అన్నారు.దేవీపట్నం మండలం, దేవారం గ్రామ పంచాయతీ పరిధిలోని దామనపల్లి (ముసిని గుంట) బాలికలు ఆశ్రమ ఉన్నత పాఠశాల పదో తరగతి చదువుతున్న 51 మంది విద్యార్థినులకు పరీక్ష కిట్లు అందజేశామన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.చంద్రకళ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు దేవీపట్నం మండలాన్ని మంచి ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో నిలపాలని ఆకాంక్షించారు.ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఏ.టి.ఏ) మండల నాయకులు చిచ్చడి శేషరావు,సోడే కన్నం రాజు మాట్లాడుతూ విద్యార్థినులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి మీ విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకొని పాఠశాలకు,మీ తల్లిదండ్రులకు,మండలానికి మంచి పేరు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు బి.చంద్రకళ,ఏ. వెంకటేశ్వరరావు(శ్రీనివాస్),కె. రణదీప్,పి.బుల్లియ,టి. సాంబశివరావు,శివరామకృష్ణ,ఆదివాసీ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి మడకం బంగారు బాబు, సొసైటీ మాజీ చైర్మన్ తుర్రం రామకృష్ణ దొర,కారం రంగారావు దొర,రిటైర్డ్ ఉద్యోగి చవలం విద్యాసాగర్ భారత్ ఆదివాసీ పార్టీ డివిజన్ ప్రసార కార్యదర్శి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్రా ముత్యం వర్ధంతి ఘనంగా నిర్వహణ

- ముత్యం ఆశయాలను కొనసాగిస్తాం సిపిఎం



**చింతూరు, పెన్ పవర్ మార్చి 10:** అమరజీవి కామ్రేడ్ పట్రా ముత్యం 12వ వర్ధంతి సందర్భంగా చింతూరు మండలం తుమ్మల గ్రామంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ముత్యం స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి పల్లపు వెంకట్, సీసం సురేష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వర్ధంతి సభలో నాయకులు మాట్లాడుతూ, కామ్రేడ్ పట్రా ముత్యం తన జీవితాంతం ఆదివాసీ ప్రాంత సమస్యలపై గిరిజనులను చైతన్యపరుస్తూ ఐక్య పోరాటాలు నిర్వహించి, ఎర్రజెండా ఆధ్వర్యంలో స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నాయకుడని గుర్తుచేశారు. 2014లో మావోయిస్టులు ముత్యంను హతమార్చడం దురదృష్టకరమని అన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలు ఆదివాసీ ప్రాంతాలకు నష్టకరమని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఖనిజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. తునికాకు పంట, ఉపాధి హామీ చట్టాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల గిరిజనుల ఆదాయం తగ్గిపోతుందని తెలిపారు. ఎన్నికల్లో గెలిచి రెండు సంవత్సరాలు అయినప్పటికీ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఆదివాసీ హక్కులు, చట్టాల రక్షణ కోసం సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను విస్తృతంగా కొనసాగించడం ద్వారానే ముత్యంకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని పేర్కొన్నారు. యువత ముందుకు వచ్చి ఈ పోరాటాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మొట్టుం రాజయ్య, మల్లం సుబ్బమ్మ, పోడియం లక్ష్మణ్, ఎర్రంశెట్టి శ్రీనివాస్, వేక రాజ్ కుమార్, చింతా రాంబాబు, పట్రా రమేష్, కలుముల మల్లేష్, సోడి రాఘవయ్య, సోడి రెడ్డి, పొడియం జానీ, రామారావు, కలుముల ముత్తయ్య, సోడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ముత్యం కుటుంబ సభ్యులు రాధాకృష్ణ, పాపారావు, చిట్టెమ్మ, నాగమణి, జయ పాల్గొన్నారు.

## కోటిలింగాల పేట లో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్

- సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని 26 వాహనాలు సీజ్



**పెన్ పవర్ మార్చి 10:** జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోటిలింగాల ఘాట్ లోని పలు ప్రాంతాల్లో పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. టింబర్ డిపోలు, మిల్లులలో పోలీసులు విస్తృత స్థాయిలో ముమ్మర తనిఖీలు చేసి, సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్లు లేని 26 వాహనాలు సీజ్ చేసారు. నలుగురు ఇన్స్పెక్టర్ల నేతృత్వంలో స్పెషల్ పార్టీలతో 4 బృందాలు గా విడిపోయి తనిఖీలు పోలీసు సిబ్బంది చేసారు.

డ్రగ్స్ ,మాదక ద్రవ్యాలు వాడకంపై కల్పించిన పోలీసులు అవగాహన

కల్పించి మాదక ద్రవ్యాల నివారణ చర్యలు పై ప్రజల చే ప్రతిజ్ఞ చేయించారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల కార్యకలాపాలను అణిచివేసేందుకు తెల్లవారుజామున జిల్లాలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కోటిలింగాలు ఘాట్ ఏరియా నందు పోలిసు అధికారులు, సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది సంయుక్తంగా టీములుగా ఏర్పడి విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్ అపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలలో ప్రతిరోజు ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అసాంఘిక కార్యకలాపాలు జరుగుతాయని గుర్తించబడిన పరిసర ప్రాంతాలలో అణువణువు, క్షుణ్ణంగా సోదాలు నిర్వహించామన్నారు. అనుమానం ఉన్న వ్యక్తులపై ఆరా తీయడం జరిగిందని అన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులను ఉపేక్షించబోమని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్డెన్ అండ్ సెర్చ్ లో ఇన్స్పెక్టర్ (త్రీ టౌన్) వి. అప్పారావు , ఇన్స్పెక్టర్ (వన్ టౌన్) మురళీకృష్ణ, ఇన్స్పెక్టర్( ప్రకాష్ నగర్) బాజీ లాల్ , ఇన్స్పెక్టర్( క్రైమ్స్) బాల శౌరి , సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్డతీగల సిహెచ్ లో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం...





**అడ్డతీగల, పెన్ పవర్, మార్చి 10:** అడ్డతీగల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెల 9 మరియు 10వ తేదీన ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభినయ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం

ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ అనేది గర్భిణీ స్త్రీలకు ఉచితంగా నాణ్యమైన వైద్య పరీక్షలు అందించడానికి,భారత ప్రభుత్వం 2016లో ప్రారంభించిన పథకం అని డాక్టర్ మహేష్ రెడ్డి అన్నారు.అలాగే డాక్టర్ ప్రసన్న దేవి మాట్లాడుతూ

గర్భిణీ స్త్రీలు అందరూ ముఖ్యంగా గర్భం దాల్చిన 4వ నెల నుండి 9వ నెల వరకు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి మహిళలు అందరు

ప్రతి నెలా 9, 10వ తేదీన ఈ కార్యక్రమం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ప్రభుత్వ ప్రాథమిక

ఆరోగ్య కేంద్రాలు

కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు

జిల్లా ఆసుపత్రులు మరియు ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రులులో ఈ కార్యక్రమం ను నిర్వహించడం జరుగుతుంది అన్నారు.డాక్టర్ మోమినా గైనాకలాజిస్ట్ మాట్లాడుతు 69మందికి వైద్య పరీక్షలు, చేసి అవసరం అయినా వారికీ రక్త పరీక్షలు కూడా చేసామన్నారు . గర్భిణీ అని తెలియగానే దగ్గర లో గవర్నమెంట్ హాస్పిటల్ ఉన్న గైనకాలజిస్టుల ద్వారా ఉచితంగా శరీర తనిఖీలు, ల్యాబ్ పరీక్షలు రక్తహీనత , రక్తపోటు (బీపీ ), షుగర్ (డైబెట్స్ ), హెచ్ఐవి మరియు మూత్ర పరీక్షలు ఉచితంగా చేస్తారు అని తెలిపారు . అలాగే అల్ట్రాసౌండ్: అవసరమైన వారికి ఉచితంగా స్కానింగ్ సౌకర్యం,మందులు: ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లు మరియు ఇతర అవసరమైన మందుల ఉచితంగా ఇస్తారు అని అన్నారు.అలాగే కౌన్సిలర్ నారే. వాసు మాట్లాడుతు

పరీక్షల అనంతరం, గర్భిణీ ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి న్యూట్రిషన్ గురించి పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రిషన్ శ్రీహర్ష మాట్లాడుతూ, చిన్న పిల్లల్లో ఎక్కువగా వచ్చే జబ్బుల గురించి వివరించారు. అదేవిధంగా ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటే పిల్లలు బరువు పెరగడం,బేబీ కడుపులో ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బయటికి వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గురించి వివరించారు. ఎటువంటి చెక్క మందులు వేసుకోవద్దు అని తెలియజేశారు. ఈ కార్యక్రమం మెడికల్ ఆఫీసర్ మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో వచ్చిన ప్రతి పేషెంట్ కీ, వారితో వచ్చిన వారికీ భోజనాలు ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అనూష, హాస్పిటల్ స్టాఫ్, దేవుడు, రామకృష్ణ, లక్ష్మి, వెంకటలక్ష్మి, విజయ, సతీష్, నర్సింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# బైక్ ను ఢీ కొట్టిన తహసిల్దార్ కారు

* సచివాలయం సిబ్బందికి గాయాలు







**వై రామవరం, పెన్ పవర్, మార్చి 10 :** మంగళవారం ఉదయం విధులకు బయలుదేరిన సచివాలయం సిబ్బంది బైక్ ను మండల తహసిల్దార్ కారు ఢీకొట్టడంతో ఇరువురికి గాయాలు అయ్యాయని, కారు డ్రైవర్ పై కేసు నమోదు చేయాలని సచివాలయం సిబ్బంది వై రామవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

సచివాలయం సిబ్బంది ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం మంగళవారం ఉదయం డ్యూటీ కి వెళ్తున్న వై.రామవరం సచివాలయం డిఎ పి.సత్యనారాయణరెడ్డి, పి ఎర్రగొండ వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ విజయ కుమారి యాక్సిడెంట్ లో గాయపడ్డారని తెలిపారు. చవిటిదిబ్బల సెంటర్లో యాక్సిడెంట్ కు గురై సంఘటన స్థలంలో పడిపోయినా కారు ఆపకుండా వెళ్లిపోయారని ఫిర్యాదుల పేర్కొన్నారు. ప్రమాదం సంభవించిన సమయంలో తహసీల్దార్ కారులో ఉన్నారని కనీసం మానవత్వం లేకుండా పలకరించలేదని ఫిర్యాదులో సిబ్బంది ఆరోపించారు. వెంటనే చవిటి దిబ్బల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక వైద్య సహాయం అందించడం జరిగిందని తెలిపారు. గాయపడిన ఇరువురి సచివాలయం ఉద్యోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఫిర్యాదు లో కోరారు. తహసిల్దార్ కార్ డ్రైవర్ పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో డిమాండ్ చేశారు.

# గిరిజన మహిళలకు ఉచిత బ్యూటీషన్ శిక్షణ

* 45 రోజుల శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం
* జేసీ బచ్చు స్మరణ్ రాజ్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మార్చి 10 :** పోలవరం జిల్లాలోని గిరిజన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే ఉద్దేశంతో 45 రోజులపాటు బ్యూటీషన్‌పై ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన యువతులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మారేడుమిల్లి యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో 30 మంది మహిళలకు 45 రోజులపాటు బ్యూటీషన్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ శిక్షణలో పాల్గొనే మహిళలకు ఉచిత భోజన వసతి కూడా కల్పించబడుతుందని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన నిపుణుల ద్వారా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.ఈ శిక్షణకు ఆసక్తి గల గిరిజన యువతులు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, వారు మార్చి 14వ తేదీ లోపు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.బ్యూటీషన్ శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇప్పటికే 30 మంది మహిళలకు మొదటి విడతలో శిక్షణ అందించామని, ప్రస్తుతం రెండో బ్యాచ్ కోసం ఐటీడీఏ కార్యాలయం మరియు మారేడుమిల్లి వైటీసీలో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని చెప్పారు.మరిన్ని వివరాల కోసం 6309840221, 9440844871 ఫోన్ నంబర్లను సంప్రదించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసేనను బలపరచండి: ఎమ్మెల్యే బొలిశెట్టి





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 10.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం జనసేన పార్టీని బలపరచాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. పెంటపాడు మండలం పడమర విప్పర్రు గ్రామంలో మంగళవారం పసల శ్రీకృష్ణ కుటుంబ సభ్యులతో పాటు 200 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరారు. ఈ కార్యక్రమం మండల అధ్యక్షుడు పుల్ల బాబి అధ్యక్షతన గంటా సుబ్రమణ్యం ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరుకున్న జరిగాయి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాతిక కేజీలబియ్యం కోసం కాకుండా, పాతికేళ్ల భవిష్యత్తును ఆలోచించి నీతివంతమైన రాజకీయాలు చేయాలనే లక్ష్యంతో జనసేన అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముందుకు వెళుతున్నారని అన్నారు. జగన్ అరాచక పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించి అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నారని అన్నారు.సంక్షేమ పథకాల ముసుగులో జగన్ బృందం వేల కోట్ల ప్రజాధనాన్ని దోపిడీ చేసిందని ఈ అంశాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. తన మిత్రుడు తోట గోపి సహకారంతో ప్రజల వ్యక్తి గత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని అన్నారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని విప్పర్రు రహదారి సమస్యను పరిష్కరించామని అన్నారు. పవన్ సహకారంతో చక్కని రోడ్డు నిర్మించామని అన్నారు. బక్లిస్ డ్రైన్ ను నిర్మిస్తామని విప్పర్రు ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తో పాటు తోట గోపి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు మరియు పైబోయిన రఘు, పైబోయిన వెంకట రామయ్య, పైబోయిన వైదేహిఎంపీపీ కట్టు బోయిన వెంకటలక్ష్మి, కృష్ణ ప్రసాద్, బోరాడ శ్రీను, పాలూరి వెంకటేశ్వరరావు, కందుల పార్టీ బాలకృష్ణ, పసల మహేష్, పసల సత్తి కొండలు, దూలం విజయకుమార్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకా కార్యక్రమం ప్రారంభం





**క్యాన్సర్ నివారణలో కీలక అడుగు**

**అత్తిలి పిహెచ్సి వైద్యాధికారి డా. నాగరాజు**

**అత్తిలి, పెన్ పవర్ మార్చి 10:** అత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సీ)లో సోమవారం బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా 14 సంవత్సరాల బాలికలకు టీకా వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల్లో సర్వికల్ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. 2011 మార్చి 1 నుండి నుండి 2012 ఫిబ్రవరి28 మధ్య జన్మించిన బాలికలకు ఈ టీకాను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అర్హత గల ప్రతి బాలిక ఈ టీకాను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.హ్యూమన్ పాపిలోమా వైరస్ సంక్రమణ వల్ల ముఖ్యంగా మహిళల్లో సర్వికల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం అధికంగా ఉంటుందని ఆయన తెలిపారు. .నిర్ణీత వ్యవధిలో డోసులు పూర్తిగా తీసుకుంటే భవిష్యత్తులో క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ఈ టీకా పూర్తిగా సురక్షితమని, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున తల్లిదండ్రులు తమ కుమార్తెలను సమీప ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తీసుకువచ్చి టీకా వేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బాలికల ఆరోగ్య రక్షణ కోసం ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయి వరకు విస్తరించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారిని డాక్టర్ సురేఖ, డిప్యూటీ హెచ్ఈ ఓ ప్రమీల దేవి, ఎం పి హెచ్ ఎస్ లు అమ్మాజీ ,వెంకట్రాజు, స్థానిక కూటమి నాయకులు, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# రోగుల పట్ల మర్యాదగా ఉండండి అదే వాళ్ళకు సగం వైద్యం

**ఆసుపత్రి సలహా మండలి సమావేశంలో ఎమ్మెల్యే బొలిశెట్టి**











**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. మార్చి 10:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల డాక్టర్లు మర్యాదగా మాట్లాడాలని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి సలహా మండలి సమావేశం మంగళవారం ఆస్పత్రిలో జరిగింది. తొలుత ఆయన ప్రభుత్వ ఆసుపత్రి వచ్చే రోగులను పలకరించారు. ఆసుపత్రిలో 20 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన పోర్టల్, డిజిటల్ ఎక్సరేలను ఆయన పరిశీలించి ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశానికి తొలుత తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ గా పనిచేసి తణుకు బదిలీ అక్కడ గుండెపోటుతో మరణించిన తాతారావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సమావేశం రెండు నిమిషాలు మౌనం పాటించింది. అనంతరం డిప్యూటీ ఆర్ఎంవో డాక్టర్ నవీన్ సమావేశపు అంశాలను గత మూడు నెలలుగా ఆసుపత్రిలో జరిగిన వైద్య సేవలను నవీన్ వివరించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించినప్పుడు డాక్టర్ల పట్ల నమ్మకం కలుగుతుందని చెప్పారు. కొంతమంది డాక్టర్లు, నర్సులు రోగులు పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే ముగ్గురు డాక్టర్ల మీద ఫిర్యాదులు అందాయని చెప్పారు. వైద్య సేవలు అందించకుండా రూముల్లో కబుర్లు చెప్పుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రిలో కూడా గుండె ఆపరేషన్ చేసే స్థాయికి ఎదగాలని అది నా కల అని అన్నారు. ఆస్పత్రిలోని వైద్యులు ఎక్కువ సమయం ఆసుపత్రిలోనే గడపాలని తెలిపారు. ఆస్పత్రిలో డాక్టర్ల కొరత ఉంటే తనకు తెలియజేయాలని, ఆస్పత్రిలో ఇచ్చే మందులు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదో తెలియజేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో సలహా కమిటీ సభ్యులు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, అడిషనల్ డిఎంహెచ్వో బాబు, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, సభ్యులు బడుగు పెద్ద, కే గణేష్, గణేష్, పట్టణ ఎస్ఐ నాగరాజు, జనసేన నాయకులు వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, మద్దాల మణికుమార్, పాలూరి వెంకటేశ్వరరావు, అడ్డ గర్ల సూరి, పిడుగు రామ్మోహన్ బ్రదర్, కొనగల హరినాథ్,నల్లగంచి రాంబాబు, పలువురు డాక్టర్లు పాల్గొన్నారు.

# కూనవరం పంచాయతీ అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి...

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ బొజ్జి రెడ్డి కి రవీంద్ర వినతి పత్రం



**కూనవరం,పెన్ పవర్,మార్చి 10.**ఏజెన్సీ పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషనర్ చైర్మన్ చోళ బొజ్జి రెడ్డి కి కూనవరం పంచాయతీలో జరిగిన అవినీతిపై పూర్తి విచారణ చేపట్టాలని కొక్కెరపాటి రవీంద్ర వినతి పత్రం ఇచ్చారు.రవీంద్ర మాట్లాడుతూ గతంలో ప్రజాసంఘాలు ఆందోళన మేరకు కూనవరం మేజర్ పంచాయతీలో జరిగిన అవినీతిపై అధికారులు విచారణ చేసి కొంత అమౌంట్ మాత్రమే తేల్చారని అన్నారు.మిగిలిన అమౌంట్ కూడా సమగ్ర విచారణ చేపట్టి ఎంత అవినీతి జరిగిందో తేల్చాలని, ప్రభుత్వ సొమ్ము నిధులు దుర్వినియోగనికి పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ బొజ్జి రెడ్డి ని కోరారు.సానుకూలంగా స్పందించిన చైర్మన్ బొజ్జి రెడ్డి ఖచ్చితంగా ఎవరైతే ట్రైబల్ ఏరియాలో నాన్ ట్రైబల్ వర్గానికి చెందిన వ్యక్తి సర్పంచ్ గా కొనసాగి ప్రజల సొమ్మును దుర్వినియోగానికి పాల్పడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అవినీతి జరిగిన సొమ్మును కచ్చితంగా రికవరీ చేసి ప్రజల వద్దకు చేరుస్తామని,ఆ సొమ్మును ప్రజలు ఖర్చు పెట్టే విధంగా చర్యలు తీసుకోవడానికి ఆయన హామీ ఇవ్వడం జరిగిందని రవీంద్ర అన్నారు.

# మహిళల ఆరోగ్యంపై సర్కార్ ప్రత్యేక శ్రద్ధ

## హెచ్ పి వి టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి




**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ మార్చి 10**: మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు.

మంగళవారం రంపచోడవరం మండలం పెద్దగెద్దాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హ్యూమన్ పాపిల్లోమా వైరస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శిరీషాదేవి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల్లో పెరుగుతున్న క్యాన్సర్ వ్యాధులను ముందుగానే నివారించేందుకు ప్రభుత్వం ఉచితంగా హెచ్ పి వి టీకాలు అందిస్తున్నట్లు తెలిపారు.ప్రత్యేకంగా గర్భాశయ క్యాన్సర్ నివారణలో ఈ టీకా కీలక పాత్ర పోషిస్తుందని, దీని ద్వారా గర్భాశయ, గొంతు, జననేంద్రియ క్యాన్సర్ల నుంచి సుమారు 90 శాతం వరకు రక్షణ పొందవచ్చని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం 9 నుంచి 14 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు ఈ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయిలో వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించి లక్ష్యంగా ఉన్న బాలికలందరికీ 100 శాతం టీకాలు పూర్తి చేయాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా 29 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సుమారు 3,830 మంది 14 ఏళ్ల బాలికలకు ఈ టీకాలు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. మూడు నెలలపాటు ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని, ప్రతి బుధవారం మరియు శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీకాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. టీకా వేయించుకునే బాలికలు ఆధార్ కార్డు, తల్లిదండ్రుల ధ్రువీకరణ తీసుకురావాలని సూచించారు.కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ సభ్యులు షేక్ సుభానీ, కారం సింహాచలం, అసియామొహిద్దీన్, పతివాడ రమణ, సూరిబాబు, ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ పి.సరిత, డీఐఓ డాక్టర్ పీవీఎల్ నీలిమ, ఆర్.వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గోకవరం సి హెచ్ సి లో హెచ్ పి వి వాక్సినేషన్ క్యాంఫ్.

### 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్ పి వి వాక్సినేషన్.

**గోకవరం పెన్ పవర్ మార్చి 10:--** 14 సంవత్సరాల ఆడపిల్లలకు జీవితంలో ఎటువంటి క్యాన్సర్ బారిన పడకుండా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్యాన్సర్ వాక్సినేషన్ ముందస్తుంగా వేస్తున్నామని కొత్తపల్లి పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ తిరన్ తెలిపారు. కార్యక్రమం జగ్గంపేట శాసనసభ్యులు గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నెహ్రూ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు మరియు వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొంటారని కొత్తపల్లి పిఎస్సి డాక్టర్ కిరణ్ తెలిపారు.




## ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఆర్.ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 10:**స్థానిక ఏపీఎస్ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మంగళవారం పరమేష్ బయోటెక్ , భవాని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్‌ను అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా ప్రజా రవాణా అధికారి వై.ఎస్.ఎన్. మూర్తి, రాజమండ్రి డిపో మేనేజర్ కె. మాధవ్ పాల్గొని, ప్రయాణికులకు మరియు ప్రజలకు తక్కువ ఖర్చుతో శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి రావడం వల్ల ఉపయోగం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ సూపర్వైజర్లు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సెంట్రల్ జైల్లో ఖైదీలకు పుట్ట గొడుగుల సాగు లో శిక్షణ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 10:**స్థానిక సెంట్రల్ జైల్లో నూతనంగా రెండు ట్రేడ్ ల లో ఎ.సి, ఫ్రిజ్, వాషింగ్ మెషిన్ పుట్ట గొడుగుల సాగు శిక్షణ ఉపాధి యూనిట్స్ ప్రారంభించారు. ఈ రెండు యూనిట్స్ కుడా ఖైదీలలో మార్పు ఉపాధికల్పనకు ఎంతగానో దోహదపడతాయి. కారాగారములో వృతి నైపుణ్యం కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఖైదీలు కారాగారము నుండి విడుదల అయిన తరువాత వారంతట వారే ఉపాది పొందగలరు. కారాగారములో శిక్షణ తీసుకున్న తరువాత ఆంధ్ర ప్రదేశ్, ఖాదీ విలెజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఇచ్చే సర్టిఫికేట్ తో ఆంధ్ర ప్రదేశ్, ఖాదీ విలెజే ఇండస్ట్రీస్ బోర్డు, బ్యాంకు నుండి లోన్ కూడా ఇప్పించి వారికీ పరిశ్రమ పెట్టుకునేల సహకరిస్తారు, ఈ కార్యక్రమానినికి సింహాచలం జైళ్ళ డి.జి ఎన్. బాలసుబ్రహ్మణ్యం శ్రీకారం చుట్టారు.
ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర కారాగారము పర్యవేక్షణాధికారి ఎస్.రాహుల్ ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ విలెజే ఇండస్ట్రీస్ బోర్డు, ఎ.డి శ్రీమతి పద్మ , జైలర్లు దుర్గా రమేష్, అచ్చింనాయడు, శంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి విజ్ఞాన వారోత్సవాల్లో అచ్యుతాపురం విద్యార్థుల ప్రతిభ



**గోకవరం పెన్ పవర్ మార్చి 10:--** జిల్లాస్థాయి విజ్ఞాన వారోత్సవాల లో అచ్యుతాపురం విద్యార్థుల ప్రతిభ చూపారు. 2026లో భాగంగా జిల్లాస్థాయిలో ఉన్నత పాఠశాల విభాగంలో ఉమెన్స్ ఇన్ సైన్స్ లో జరిగిన క్విజ్ కాంపిటీషన్ నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అచ్యుతాపురం, గ్రామానికి చెందిన విద్యార్థులు యవ్వకుల జాహ్నవి సుధా అంజలి , కొత్తపల్లి పవిత్ర ,యడవల్లి శ్యామ్ శ్రీ చరణ్ ద్వితీయ బహుమతి పొందారు జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు.

## అడ్డతీగల మండలంలో 22గ్రామ పంచాయతీల వర్గీకరణ.. ఎంపీడీవో కుమార్..

**అడ్డతీగల,పెన్ పవర్, మార్చ్10**: ప్రభుత్వ ఉత్తర్వులు నెం.37 (తేదీ: 09-03-2026) ప్రకారం పోలవరం జిల్లా అడ్డతీగల మండలంలోని గ్రామ పంచాయతీలను జనాభా ఆధారంగా వర్గీకరించారు.
5000కు పైగా జనాభా ఉన్న అడ్డతీగల గ్రామ పంచాయతీని ఆర్ అర్బన్ గ్రామ పంచాయతీగా గుర్తించారు. 2500కు పైగా జనాభా ఉన్న గొంటువానిపాలెంను గ్రేడ్-1గా వర్గీకరించారు.
1500కు పైగా జనాభా కలిగిన డి.భీమవరం, డి.రామవరం, ధాన్యంపాలెం, దుచ్చెర్తి,కొనలోవ, రాయపల్లి,తిమ్మాపురం, తుంగమడుగుల, ఎల్లవరం గ్రామాలను గ్రేడ్-2గా, 1500 కంటే తక్కువ జనాభా ఉన్న 11 గ్రామ పంచాయతీలను గ్రేడ్-3గా వర్గీకరించినట్లు ఎంపీడీఓ కుమార్ తెలిపారు.



## సీతారామ భార్గవ గాయత్రి బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలకు చిరు సత్కారం..



**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 10:** కోరుకొండ సీతారామ భార్గవ గాయత్రి బ్రాహ్మణ సేవా సమాఖ్య అధ్యక్షులు పరసు శ్రీను ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా భాగవతుల శారదా దేవి,సామవేదం రమణి,గోప వచ్చుల భాస్కర సత్యవతి, తణుకు వెంకట రామలక్ష్మి, చైనీ సుజాత,సాహు సునీతకు సభ్యుల ఆధ్వర్యంలో చిరు సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగవతుల శారదా దేవి, సామవేదం రమణి మాట్లాడుతూ బ్రాహ్మణ మహిళలు కూడా రాజకీయ రంగంలోనూ వ్యాపారంగంలోనూ ఎలా అన్ని రంగాలలో ముందుకు వచ్చి మనల్ని మనం నిరూపించుకోవాలని వారు సూచించరు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కాశీ పట్టణ నరసింహమూర్తి, పాలకోడేటి గణపతి, గోవర్ధనం రవీంద్ర, దుర్గాప్రసాద్, నాగులపాటి సుబ్రమణ్యం,బ్రాహ్మణ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టంపై చట్ట సభల్లో ప్రస్తావించాలి..

-పోలవరం ముంపుకు గురుతున్న ప్రతి ఆదివాసి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి




**కూనవరం,పెన్ పవర్,మార్చి 10**.షెడ్యూల్ ప్రాంతం ఉద్యోగ నియమకల చట్టం వెంటనే చేయాలని,చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసులతోనే భర్తీ చేయాలని,పోలవరం ముంపు మండలాల పర్యటనలో భాగంగా కూనవరం విచ్చేసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ చోళ్ళ బోజ్జి రెడ్డికి స్థానిక ఆదివాసి సంఘాల నాయకులు వివరించడం జరిగింది. ముందుగా బొజ్జి రెడ్డిని సంఘాల నాయకులు సాల్వతో సత్కరించినా అనంతరం సమస్యలు వివరిస్తూ, పోలవరం ముంపుకు గురవుతున్న ప్రతి ఆదివాసి కుటుంబంలో చదువుకున్న నిరుద్యోగి ఉంటే కుటుంబం కి ఒక్కొక్కరు చొప్పున ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని అదేవిధంగా ముంపు వలన ఈ ప్రాంతంలో టూరిజం బోటింగ్ ఫిసరింగ్ లాంటివి అన్నీ కూడా ఆదివాసులతోనే కొనసాగించాలని చైర్మన్ కి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్, జిల్లా అధ్యక్షులు సోడే ముత్తయ్య,జోడే నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండ పిహెచ్ సిలో హెచ్ పీ వి వాక్సినేషన్..

- ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..
- 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్ పీవి వాక్సినేషన్..




**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 10:**ఆడపిల్లలు భవిష్యత్తులో కాన్సర్ బారిన పడకుండా వేస్తున్న హేచ్ పి వి వాక్సినేషన్ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రారంభించారు. మంగళవారం ఉదయం
కోరుకొండ పీహెచ్ సి లో 14 సంవత్సరాల ఆడపిల్లలకు జీవితంలో ఎటువంటి క్యాన్సర్ బారిన పడకుండా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్యాన్సర్ వాక్సినేషన్ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా బలరామకృష్ణ మాట్లాడుతూ అమ్మాయిల్లో క్యాన్సర్ ముప్పును తప్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నడుంబిగించింది అని దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్ పీవీ టీకాల పంపిణీ చేస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ వాక్సినేషన్ చేయించుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అడ్డాల శ్రీనివాస్, అడపా శ్రీనివాస్, బదిరెడ్డి దొర, చొంగా వెంకటేష్( డీలర్), గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మీ సరోజ గణేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు తెలగంశెట్టి శ్రీను, ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌతమి జీవకారుణ్య వృద్ధుల, బాలుర గృహాలను సందర్శించిన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 10 :** తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎస్. శ్రీ లక్ష్మి రాజమహేంద్రవరం లోని గౌతమి జీవకారుణ్య సంఘాన్ని మంగళవారం సందర్శించి నివసిస్తున్న వృద్ధుల యోగక్షేమాలను, అందిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధులకు అల్పాహారం , భోజన సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని విచారించారు. వృద్ధులకు న్యాయ సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ హెల్ప్ లైన్ నంబర్ 15100 ను సంప్రదించాలని సూచించారు. తదనంతరం ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహాన్ని సందర్శించి వసతులను పరిశీలించారు. పర్యవేక్షణ గృహంలో ఉన్న విద్యార్థులతో మాట్లాడి వారి బాగోగుల గురించి తెలుసుకున్నారు. క్రమశిక్షణ సహనశీ లత ప్రతి మనిషికి ఉండవలసిన ముఖ్యమైన లక్షణాలని, వాటిని అలవర్చుకొని జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. పర్యవేక్షణ గృహంలో సమస్యలు ఉన్నట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలని తెలిపారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## అజ్ఞాన అంధకారాన్ని తొలగించేదే విద్య.

**పార్డ్ అధ్యక్షులు వెంకటేష్.**



**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 10.** మనిషి విద్య ద్వారా మాత్రమే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ గోపాలపురం మండల శాఖ అధ్యక్షులు దొడ్డి గర్ల వెంకటేష్ అన్నారు.

ఈ ఏడాది పదవ తరగతి వార్షిక పరీక్షలు రాసి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని మంగళవారం సాయంత్రం అందజేశారు. స్థానిక బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి వెంకటేష్ మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థులు విద్యపై దృష్టి పెట్టి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. అజ్ఞానం అనే అంధకారాన్ని విద్యనే జ్ఞాన వెలుగు ద్వారా తొలగించవచ్చు అన్నారు. పార్డ్ సంస్థ కార్యదర్శి చింతలపూడి భాస్కరరావు మాట్లాడుతూ పేదరికం విద్యకు ఆటంకం కాదన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన కడుపేదలు నాణ్యమైన విద్యను అభ్యసించి నేడు ఎంతో ఉన్నతమైన స్థితిలో ఉన్నారన్నారు. అటువంటివారిని యువత ఆదర్శంగా తీసుకొని నాణ్యమైన విద్యను అభ్యసించి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. కోశాధికారి ఎం కొండలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యను అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఎన్నో విద్యా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టుతున్నదని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాత ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మారుమూల గ్రామాల్లో విద్యాభివృద్ధిలో భాగంగా బడి తరువాత పిల్లలకు ట్యూషన్లు, ఉచిత మెగా వైద్య శిబిరాలు, వివిధ రకాల బాధితులకు వస్తు ఆర్థిక సహాయం, ప్రమాదాల వారిని పడిన వారికి అంబులెన్స్ ఉచిత వాహన సౌకర్యం తదితర కార్యక్రమాల చేపడుతున్నామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని సంస్థ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వింజమూరి సుబ్బారావు, రేవుల గడ్డ రత్న భాస్కర్, పాముల తిరుపతయ్య, ఆర్ఎంపి వైద్యులు శ్రీనివాస్, కొండె సుబ్బారావు, జేమ్స్, డీలర్ ఏడుకొండలు, రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతు ధర కల్పించడమే ప్రధాన లక్ష్యం

**-అధికారులకు తాసిల్దార్ శ్రీనివాస్**

**గండేపల్లి, పెన్ పవర్, మార్చి, 10:**రైతులకు ధాన్యం అమ్మకాలపై మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు పై నిర్వహించిన శిక్షణా తరగతులు లో మాట్లాడుతూ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మంగా రైతుకు ధాన్యం మద్దతు ధర అందించేందుకు చర్యలు చేపట్టడం జరిగింది. ఈ ప్రక్రియ నూరు శాతం జరగాలంటే గ్రామస్థాయి నుండి అధికారులు కొనుగోలు రవాణా వంటివే కాకుండా మిగిలినవి కూడా వేలు వెంటనే ఆన్లైన్ చేయడం ద్వారా మిల్లర్లు తొందరగా రైతులకు డబ్బులు చెల్లిస్తారన్నారు. ఇవి జరగాలంటే ఈ ప్రక్రియకు నిర్దేశించిన అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. మద్దతు ధర ఎ గ్రేడ్ 75 కేజీలకు రూ.1792,కామన్ వెరైటీ రూ. 1777 గా నిర్ణయించడం జరిగిందన్నారు.ముఖ్యంగా ఉద్యోగులు సెలవులు తీసుకోకుండా విధులు నిర్వహించడం ద్వారా రైతులకు మద్దతు ధరతో పాటు అమ్మిన ధాన్యానికి సొమ్ములు మిల్లర్ల ద్వారా వెను వెంటనే ఇప్పించే అవకాశం ఉంటుందన్నారు. తప్పనిసరిగా గ్రామస్థాయి నుండి అధికారులు కష్టపడి పనిచేసే రైతుల కష్టానికి ప్రతిఫలం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏం, సహకార సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## వరస దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు వ్యక్తుల అరెస్టు.

**పోలీస్ స్టేషన్లో కేసు నమోదు. గతంలో జైలు శిక్ష అనుభవించిన నేరస్తులు**



**గోకవరం పెన్ పవర్ మార్చి 10:--** గోకవరంలోని పలు దేవాలయాలలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను గోక కూర ఎస్సై నాగ పవన్ కుమార్ అరెస్ట్ చేశారు. దీనికి సంబంధించి ఎస్ఐ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంకి చెందిన కమిడి హేమంత్ దుర్గా ప్రసాద్ గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామం కి చెందిన కుంచె దుర్గయ్య అలియాస్ కిషోర్ లను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై తెలిపారు.కమిడి హేమంత్ దుర్గాప్రసాద్ చెడు వ్యసనాలకు అలవాటు పడి చిన్న తనం నుంచి గుడి లలో డబ్బులు దొంగిలించడం అలవాటుగా జీవనం సాగిస్తున్నాడని గతంలో రాజానగరం, గండేపల్లి, ప్రకాష్ నగర్ , పోలీస్ స్టేషన్ లలో గుడి దొంగతనం కేసులలో ముద్దాయి గా ఉన్నాడని ఇందులో రాజానగరం కేసు లో శిక్ష అనుభవించి నాలుగు నెలల క్రితమే సెంట్రల్ జైల్ నుంచి బయటకి విడుదలై వచ్చాడని ఇతనికి గతంలో పరిచయం ఉన్న కృష్ణునిపాలెంగ్రామం నకు చెందిన కుంచె దుర్గయ్య అనే కిషోర్ తో కలిసి ఈ మధ్యకాలం లో కొత్తపల్లి ,కామరాజుపేట , తంటికొండ గ్రామాలలో పలు దేవాలయలలో హుండీలను దొంగతనం చేసారని గోకవరం పోలీస్ స్టేషన్ వారు దర్యాప్తు పై ఇరువురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి కొంత నగధు , మరియు నేరమునకు ఉపయోగించిన మోటార్ సైకిల్ ను స్వాదినపర్చుకున్నాము, విచారణ అనంతరం వారిని తగు చర్య నిమిత్తం గౌరవ కోర్టు ముంధు హాజరు పరుచుతాము.

# తాడేపల్లిగూడెంలో హైకోర్టు న్యాయమూర్తుల పర్యటన

## కోర్టు ముఖద్వారం, బార్ అసోసియేషన్ భవనం ప్రారంభం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, మార్చి 10:**తాడేపల్లిగూడెంలో పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ దోనాడి రమేష్, జస్టిస్ నైనాల జయసూర్య, జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి లను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మంగళవారం స్థానిక నిట్ కళాశాలలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.



ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తులతో కొద్దిసేపు మాట్లాడిన జిల్లా కలెక్టర్, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు మరియు పరిపాలనా అంశాలపై వారికి వివరించారు.

ఈ కార్యక్రమంలో ఏలూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎస్. శ్రీదేవి, తాడేపల్లిగూడెం అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి షేక్ సికిందర్ భాష, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి తదితరులు పాల్గొన్నారు.

అనంతరం హైకోర్టు న్యాయమూర్తులు తాడేపల్లిగూడెం గ్రామ దేవత బలుసులమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. తరువాత తాడేపల్లిగూడెం కోర్టు ముఖద్వారం మరియు బార్ అసోసియేషన్ అదనపు భవనాన్ని ప్రారంభించారు.

పర్యటన సందర్భంగా న్యాయమూర్తులను స్థానిక న్యాయవాదులు, అధికారులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.






03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## వైద్యాధికారిణి భాగ్యశ్రీ సేవలు అభినందనీయం

**డాక్టర్ సాయికిషోర్, వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రశంసలు వెల్లువ**

**పీజీ కోర్సుకు వెళుతున్న వైద్యాధికారిణి భాగ్యశ్రీకి సత్కారం**





**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 10;**మండలంలోని పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాధ్యతలు స్వీకరించిన అనతికాలంలోనే , క్షేత్రస్థాయిలో పేద ప్రజలకు అనిర్వచియమైన వైద్య సేవలను అందించి అందరి మన్నలను పొందిన వైద్యాధికారిణి కె.భాగ్యశ్రీ కృషి అభినందనీయమని వైద్యాధికారి డి.సాయికిషోర్ అన్నారు.స్థానిక పీహెచ్‌సీలో వైదాధికారిణిగా పనిచేసి ఉన్నత చదువులు (పీజీ కోర్సు) కోసం ప్రభుత్వం తరపున గుంటూరు మెడికల్ కాలేజీకి వెళుతున్న వైద్యాధికారిణి భాగ్యశ్రీకి మంగళవారం ఘన సత్కారం జరిగింది. ఈసందర్భంగా పీహెచ్‌సీకి ఆమె అందించిన సేవలు, వృత్తి పట్ల కనబర్చిన నిబద్ధతను పలువురు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కొనియాడారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత చదువులు చదివి వీలైనంత మేరకు వైద్య సేవలను అందించి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని వారు ఆకాక్షించారు. అనంతరం వైద్యాధికారిణి భాగ్యశ్రీకి దుశ్శాలువ కప్పి పూలమాలలు వేసి మెమోంటోను బహుకరించి ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సీహెచ్‌ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, సూపర్‌వైజర్ ముద్రగడ శ్రీనివాసరావు, ఇంచార్జి హెల్త్ విజిటర్ కె.అనంతలక్ష్మి, ఫార్మాసిస్టు డి.సుగుణలక్ష్మి, ఎస్ఎన్‌లు ఎన్ లక్ష్మీ, కె.రత్నకుమారి, ఎం.సత్యవతి, ల్యాబ్ టెక్నిషియన్ పి,రాజారమేష్‌కుమార్, హెల్త్ అసిస్టెంట్లు వి.సుబ్బారావు, ఆర్.నాగేశ్వరరావు, ఏవి కృష్ణారావు, వై.వెంకటేశ్వరరావు. ఆరోగ్య, ఆశ, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పొడగట్లపల్లిలో రూ.1 కోట్లతో అన్నదాన సత్రం భవనానికి శంకుస్థాపన





**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**రావులపాలెం పెన్ పవర్ మార్చి 10** :రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో రాబోయే గోదావరి పుష్కరాల దృష్ట్యా యాత్రికులకు మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా రూ.1 కోట్ల వ్యయంతో నిర్మించనున్న శ్రీ ఉప్పలపాటి జానకి అమ్మ అన్నదాన సత్రం భవనానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ 2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. భక్తులకు అన్నదానం, విశ్రాంతి, త్రాగునీరు వంటి సౌకర్యాలు అందించేందుకు అన్నదాన సత్రం నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.పుష్కరాల సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పుష్కర ఘాట్లను అభివృద్ధి చేయడంతో పాటు సమీపంలోని దేవాలయాల అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. యాత్రికులు సౌకర్యవంతంగా స్నానాలు చేసి దేవాలయ దర్శనం చేసుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని చెప్పారు. అదేవిధంగా పుష్కరాలకు సంబంధించిన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం కూడా పుష్కరాలను ప్రతిష్మాత్మకంగా నిర్వహించేందుకు అవసరమైన నిధులను కేటాయిస్తూ చర్యలు తీసుకుంటోందన్నారు.పొడగట్లపల్లి గ్రామంలో నిర్మించనున్న అన్నదాన సత్రం పూర్తయిన తరువాత పుష్కరాల సమయంలో భక్తులకు ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలు

**ఫిజిక్స్-1కు 18,432 మంది హాజరు**

**కాకినాడ, పెన్ పవర్,మార్చి 10:**కాకినాడ జిల్లాలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు2026లో భాగంగా మంగళవారం జరిగిన డే13 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించబడినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వి. కేశవరావు తెలిపారు.ఈ రోజు నిర్వహించిన ఫస్ట్ ఇయర్ ఫిజిక్స్1 పరీక్షకు మొత్తం 19,081 మంది విద్యార్థులు కేటాయించబడగా, అందులో 18,432 మంది హాజరై పరీక్ష రాశారు. 649 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు.జిల్లా లోని అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘా మధ్య కట్టుదిట్టమైన ఏర్పాట్లతో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఎటువంటి అక్రమ పద్ధతులు లేదా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోలేదని చెప్పారు.ఈ సందర్భంగా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ నుంచి వచ్చిన ప్రత్యేక అధికారి జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు.మొత్తంగా జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు సక్రమంగా, ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వి. కేశవరావు తెలిపారు.

# వరల్డ్ కప్ ఫైనల్‌లో గొడవ.. అర్ష్‌దీప్ సింగ్‌కి షాక్ ఇచ్చిన ఐసీసీ



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా నంబర్--1 టీ20 బౌలర్ అర్షదీప్ సింగ్ పై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ బిగ్ షాక్ ఇచ్చింది. పొట్టి ప్రపంచకప్ 2026 ఫైనల్లో న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ పట్ల ప్రవర్తించిన తీరుపై భారీగా ఫైన్ విధించింది. మ్యాచ్ ఫీజ్ లో 15 శాతం కోత పెట్టడంతో పాటు ఓ డీమెరిట్ పాయింట్ కూడా ఇచ్చింది. గత 24 నెలల్లో ఇదే ఫస్ట్ తప్పిదం కావడంతో అర్షదీప్ మ్యాచ్ నిషేధం ప్రమాదాన్ని తప్పించుకున్నాడు. పూర్తి వివరాల్లోకి వెళితే.. తాజాగా ముగిసిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్లో డారిల్ మిచెల్ పైకి అర్షదీప్ ప్రమాదకరంగా బంతిని విసిరాడు. ఈ ఘటనను సీరియస్ గా తీసుకున్న ఐసీసీ అతడిపై కఠిన చర్యలు చేపట్టింది. వాస్తవానికి డారిల్ మిచెల్ పై అర్షదీప్ అంత సీరియస్ గా బంతిని విసరాల్సిన పని లేదు.. ఫాలో అప్ లో భాగంగా బాల్ ని వికెట్లపైకి విసరడంతో ప్రమాదవశాత్తు అది మిచెల్ కి గట్టిగా తాకింది. ఆ సమయంలో మిచెల్ సైతం సహనాన్ని కోల్పోవడంతో.. అర్షదీప్ అతన్ని పట్టించుకోకుండా తాను బౌలింగ్ చేసేందుకు వెళ్లిపోయాడు. దీంతో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సర్ది చెప్పడంతో ఆ గొడవ అంతటితో ఆగిపోయింది. ఈ ఘటన జరిగిన తర్వాత మిచెల్ కి క్షమాపణలు చెప్పిన అర్షదీప్ షేక్ హ్యాండ్ ఇచ్చి హగ్ చేస్తున్నారు.

ఇలాంటి ఘటనలు ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ లోని ఆర్టికల్ 2.9 రూల్స్ ఉల్లంఘన కిందికి వస్తాయి. దీని ప్రకారం, బంతి లేదా ఇతర క్రికెట్ సామగ్రిని మరో ప్లేయర్ వైపు అనుచితంగా

లేదా ప్రమాదకరంగా విసరడం తప్పు.. ఇందుకు తగిన మూల్యాన్ని అర్షదీప్ చెల్లించుకున్నాడు. ఇక ప్రపంచకప్ ఫైనల్లో కివీస్ పై భారత్ 96 పరుగుల తేడాతో గెలిచి వరుసగా రెండో టీ20 వరల్డ్ కప్ ని సొంతం చేసుకుంది. మొత్తంగా ఐదో ప్రపంచకప్ లని టీమిండియా ఇప్పటి వరకు (1983, 2011 (వన్డే), 2007, 2024, 2026 (టీ20)) కైవసం చేసుకుంది.

# హార్దిక్ కుటుంబంలో చిచ్చు పెట్టిన మహికా శర్మ.. విడిపోతున్న పాండ్యా బ్రదర్స్..?



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్యా కుటుంబంలో అతడి గర్ల్ ఫ్రెండ్ మహికా శర్మ చిచ్చు పెట్టింది. ఇద్దర అన్నదమ్ముల ( హార్దిక్-- కృనాల్ పాండ్యా) మధ్య విభేదాలు వచ్చాయా అనే చర్చ ప్రస్తుతం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. ఇటీవల జరిగిన టీ20 ప్రపంచకప్ 2026 తర్వాత అభిమానులు గమనించిన కొన్ని విషయాలు ఈ ఊహాగానాలకు బలం చేకూర్చుతున్నాయి. వరల్డ్ కప్ గెలిచిన తర్వాత దేశవ్యాప్తంగా సంబరాలు జరిగాయి.. ఈ టోర్నీలో హార్దిక్ పాండ్య కీలక పాత్ర పోషించాడు. ఈ విజయానికి సంబంధించిన పోస్టులు లేదా అభినందనలు అతని అన్న క్రునాల్, వదిన పంకురి శర్మ నుంచి నెట్టింట ఎక్కడ కనిపించకపోవడంతో ఫ్యాన్స్ అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు, ఫైనల్ మ్యాచ్ లో కృనాల్ పాండ్యా, ఆయన భార్య స్టేడియంలో కనిపించకపోవడం ఈ చర్చకు మరింతగా వైరల్ అవుతుంది. దీంతో ఇద్దరు సోదరుల మధ్య ఏమైనా విభేదాలు వచ్చాయా అనే ప్రశ్నలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కొంతమంది ఫ్యాన్స్ అభిప్రాయం ప్రకారం.. హార్దిక్ పాండ్యా-- మోడల్ మహికా శర్మ మధ్య ఉన్న సన్నిహిత సంబంధం వల్లే ఈ పరిస్థితికి కారణమై ఉండొచ్చని పేర్కొంటున్నారు. 25 ఏళ్ల మహికా శర్మ టీ20 వరల్డ్ కప్ మొత్తం హార్దిక్‌తో కలిసి ప్రయాణిస్తుస్తూ స్టేడియంలో అతనికి సపోర్టు చేసింది. ముంబైలోని వాంఖెడే స్టేడియంలో ఇంగ్లాండ్‌తో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్ సమయంలో హార్దిక్ కుమారుడు అగస్త్య పాండ్య కూడా మహికాతో కలిసి మ్యాచ్‌ను వీక్షించాడు. హార్దిక్ 12 బంతుల్లో 27 పరుగులు చేసి అవుట్ కావడంతో అగస్త్య కొంత నిరాశకు గురైనట్లు కనిపించగా, మహికా అతన్ని ఓదార్చిన దృశ్యాలు కూడా నెట్టింట వైరల్ అయ్యాయి. ఫైనల్ లో గెలిచిన అనంతరం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో హార్దిక్-- మహికా రొమాన్స్ చేసుకోవడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. సోషల్ మీడియాలో ఈ విషయంపై ఫ్యాన్స్ భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఇది కేవలం ఊహాగానం మాత్రమే అంటున్నారు. నెట్టింట పోస్టులు పెట్టకపోతే కుంటుంబంలో విభేదాలు ఉన్నాయని అనుకోవడం సరైంది కాదు.. ఫ్యామిలిలో చిన్న చిన్న మనస్పర్థలు వస్తుంటాయని ఒక యూజర్ రాసుకొచ్చాడు. మరో వ్యక్తి ఇలా కామెంట్ పెట్టాడు.. హార్దిక్ గత ఏడాది నుంచి వేరుగా ఉంటున్నాడు.. మహికాతో జరిగిన ఎంగేజ్‌మెంట్‌కు కూడా కృనాల్‌ను ఆహ్వానించలేదని తెలుస్తుందని పేర్కొన్నాడు. అయితే ఒక ప్రేమ ఇద్దరి అన్నదమ్ముల మధ్య బంధాన్ని విడదీసిందని మరో నెటిజన్ కామెంట్ చేశాడు. అయితే, ఇప్పటి వరకు హార్దిక్ పాండ్యా గానీ కృనాల్ పాండ్యా కానీ ఈ విషయంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దాంతో ప్రస్తుతం జరుగుతున్న చర్చ అంతా అభిమానుల ఊహాగానాలకే పరిమితమైంది.

# రెండ్రోజుల పాటు బాగా తిని, హాయిగా నిద్రపోతా: సూర్యకుమార్ యాదవ్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ వంటి మెగా టోర్నీని గెలిచిన తర్వాత మీ తదుపరి ప్రణాళిక ఏంటి? అని అడిగితే ఏ కెప్టెన్ అయినా తర్వాతి సిరీస్‌ల గురించో, భవిష్యత్ సవాళ్ల గురించో చెబుతారు. కానీ టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం చాలా సరదాగా, సింపుల్‌గా సమాధానమిచ్చాడు. "ప్రస్తుతానికి నా ప్లాన్ ఒక్కటే. ఇంటికి వెళ్లి, మంచి భోజనం చేసి, రెండ్రోజులు హాయిగా నిద్రపోవాలి. ఆ తర్వాతే మిగతా విషయాల గురించి ఆలోచిస్తా" అని తన తక్షణ కర్తవ్యాన్ని వెల్లడించాడు. స్వదేశంలో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో గెలిచి, ఈ ఘనత సాధించిన తొలి ఆతిథ్య జట్టుగా చరిత్ర సృష్టించిన ఆనందంలో ఉన్న సూర్య... ముంబైలోని తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడాడు.ఈ విజయం జట్టు సభ్యులదే కాదు, అభిమానులది కూడా అని అన్నాడు. "మీరంతా మాతో సమానంగా సంబరాలు చేసుకున్నారు. మీ అందరికీ అభినందనలు. భారత్‌లో ప్రపంచకప్ గెలవడం చాలా ప్రత్యేకమైన అనుభూతి. ఎంతో మంది మద్దతు, ప్రార్థనల వల్లే ఇది సాధ్యమైంది" అని తెలిపాడు. ఈ విజయం వెనుక మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ప్రోత్సాహం ఎంతో ఉందని సూర్య గుర్తు చేసుకున్నాడు. "2024లో రోహిత్ కెప్టెన్సీలోనే మేం టీ20 ప్రపంచకప్ గెలిచాం. ఆ తర్వాత అతడు కెప్టెన్సీ నుంచి తప్పుకున్నప్పుడు నాపై పూర్తి నమ్మకం ఉంచాడు. గత రెండేళ్లుగా ఈ జట్టును విజయవంతంగా నడిపించాను. ఇప్పుడు ప్రపంచకప్ కూడా గెలిచాం. నాపై రోహిత్ పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టడం చాలా ఆనందంగా ఉంది. ఈ విజయం యావత్ భారతదేశానిది" అని సూర్య వివరించాడు. టోర్నమెంట్‌కు ముందు రోహిత్ వ్యాఖ్యలను కూడా సూర్య పంచుకున్నాడు. "మీ జట్టు చాలా బాగుంది. ధైర్యంగా ఆడండి. గెలుపు మీదే అవుతుంది" అని రోహిత్ చెప్పిన మాటలు తమలో స్ఫూర్తి నింపాయని అన్నాడు.

ప్రస్తుత విజయంతోనే ఆగిపోమని, భవిష్యత్ లక్ష్యాలపై తమకు స్పష్టమైన ప్రణాళిక ఉందని సూర్య వెల్లడించాడు. "2028లో జరగనున్న ఒలింపిక్స్‌లో క్రికెట్ తరఫున దేశానికి స్వర్ణ పతకం అందించడమే మా తదుపరి లక్ష్యం. అదే ఏడాది మరో టీ20 ప్రపంచకప్ కూడా ఉంది. కాబట్టి హ్యాట్రిక్ ప్రపంచకప్‌లు గెలిచేందుకు మా వంతు కృషి చేస్తాం" అని ధీమా వ్యక్తం చేశాడు. ప్రపంచకప్ గెలిచిన రాత్రి జరిగిన సంబరాల గురించి చెబుతూ... "ఆ రాత్రి మేం ఏం చేశామో చెప్పాలనుంది కానీ... ఉదయం 8 గంటల వరకు మేల్కొనే ఉన్నాం. ఒక టీమ్‌గా గెలిచినప్పుడు సంబరాలు కూడా కలిసే చేసుకోవాలి. అందుకే మేమంతా కలిసే ఆనందాన్ని పంచుకున్నాం" అని సూర్య తెలిపాడు.వరుసగా రెండుసార్లు (2024, 2026) ఐసీసీ టోర్నీలు గెలవడంతో తమపై ఒత్తిడి ఉన్నప్పటికీ, సరైన సమయంలో రాణించామని సూర్య పేర్కొన్నాడు. ఒత్తిడి లేకపోతే ఆటలో మజా ఉండదని వ్యాఖ్యానించాడు. ముంబై చేరుకున్న తర్వాతే ప్రపంచకప్ గెలిచామనే అసలైన భావన కలుగుతోందని, ఈ ఆనందం చాలాకాలం పాటు తనతోనే ఉంటుందని చెప్పుకొచ్చాడు. తన క్రికెట్ ప్రయాణం మొదలైన ముంబైని ఎప్పటికీ వీడనని, తాను భారతీయుడిగా గర్విస్తున్నానని సూర్య పేర్కొన్నాడు.


# 'బేబీ' జంట కొత్త మూవీ.. ఫస్ట్ సింగిల్ విన్నారా?

టాలీవుడ్ యంగ్ క్యాస్టింగ్ ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఎపిక్- ఫస్ట్ సెమిస్టర్ నుంచి రిలీజ్ అయిన ఫస్ట్ సింగిల్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సంచారమే అంటూ సాగుతున్న ఆ పాట మంచి రెస్పాన్స్ అందుకుంటా.. సూపర్ మెలోడీగా మెప్పిస్తోంది. సినిమా కథలోని మెయిన్ రోల్స్ ఎమోషనల్ జర్నీని సాంగ్ క్లియర్ గా చూపిస్తోంది.

ఆ పాటకు ప్రముఖ కవి, రైటర్ గోరటి వెంకన్న లిరిక్స్ అందించగా.. ప్యూర్ తెలుగు పదాలు, హృదయాన్ని తాకే భావాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఇండియన్ కల్చర్, ఫారిన్ లైఫ్ స్టైల్ మధ్య ఉండే తేడాలను సింపుల్ గా వ్యక్తపరుస్తూ సంచారమే పాట సాగుతుంది. సినిమా స్టోరీకి అనుగుణంగా, యూత్ మనసుల్లోని ఫీలింగ్స్ వ్యక్తపరిచేలా సాంగ్ ను రూపొందించినట్లు చిత్రబృందం తెలిపింది.







సంచారమే పాటకు ప్రముఖ సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వహాబ్ బాణీలు కట్టారు. ఆయన కంపోజిషన్ సాంగ్ కు మరింత అందాన్ని తీసుకొచ్చింది అంతేకాకుండా హేషమ్ అబ్దుల్ వహాబ్, గోరటి వెంకన్న కలిసి సాంగ్ ను ఆలపించడం విశేషం. వారి వాయిస్ పాటలోని భావాన్ని ప్రేక్షకుల హృదయాలకు **చేరవేస్తుందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు.**

అదే సమయంలో సాంగ్ విజువల్స్ పరంగా కూడా ఆకట్టుకుంటోంది. ఫారిన్ బ్యాక్ డ్రాప్ తో షూట్ చేసిన ఆ సాంగ్ లో లండన్ లోని ఫేమస్ స్పాట్స్ చూపించారు మేకర్స్. అక్కడి నేచర్ సీన్స్, సిటీ వాతావరణం మధ్య తెలుగు పాటను చిత్రీకరించిన విధానం ప్రేక్షకులను ఆకర్షిస్తోంది. ఓవరాల్ గా సాంగ్ మ్యూజిక్ లవర్స్ ను ఆకట్టుకుని.. అనేక మంది ఫేవరెట్ లిస్ట్ లోకి చేరిపోయిందని చెప్పాలి.ఇక సినిమాలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య మరోసారి కలిసి నటిస్తున్నారు. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన బేబీ సినిమా మంచి విజయాన్ని సాధించిన సంగతి తెలిసిందే. ఆ చిత్రంతో ప్రేక్షకుల మనసుల్లో నిలిచిన జంట మళ్లీ కలిసి నటించడంతో కొత్త సినిమాపై ఆసక్తి పెరిగింది. ఇప్పుడు సాంగ్ లో వీరి మధ్య కనిపించే ఎమోషనల్ మూమెంట్స్, కెమిస్ట్రీ, స్క్రీన్ ప్రెజెన్స్ ఆకట్టుకుంటున్నాయి.ఎపిక్- ఫస్ట్ సెమిస్టర్ మూవీతో ఆదిత్య హాసన్ డైరెక్టర్ గా పరిచయమవుతున్నారు. ఇప్పటికే ఆయన తీసిన 90స్ వెబ్ సిరీస్ ఓ రేంజ్ లో మెప్పించగా.. ఇప్పుడు సిల్వర్ స్క్రీన్ పై లక్ ను టెస్ట్ చేసుకోనున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగ వంశీ, సాయి సౌజన్య సినిమాను నిర్మిస్తున్నారు. సినిమాటోగ్రఫీ అజీమ్ మహమ్మద్ నిర్వహించగా, ఎడిటింగ్ బాధ్యతలు నవీన్ నూలి చేపట్టారు. మరి స్మూత్ లవ్ స్టోరీతో రూపొందుతున్న ఎపిక్- ఫస్ట్ సెమిస్టర్ ఎప్పుడు రిలీజ్ అవుతుందో, ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965